ఈనాడు
కుమురం భీం
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

ఆదివాసీ ఆణిముత్యానికి అభినందనలు



కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన గిరిజన విద్యార్థి మల్లేష్ శనివారం జిల్లాకు చేరుకున్నారు. పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఆదివాసీ ఆణిముత్యమని పొగిడారు. ఓపెన్ జీపులో ఊరేగించారు. వర్షం కురుస్తున్న సహ విద్యార్థులు, జనం తరలివచ్చి అభినందించారు.


వివరాలు లోపలి పేజీల్లో...

ఉద్యోగుల శిక్షణకు సిద్ధం

- అధికారులకు ఈ-లెర్నింగ్‌పై తర్ఫీదు
- ప్రజలకు మెరుగైన సేవలకు అవకాశం

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే

ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం. ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వ విధానాలు, పథకాలను విజయవంతంగా అమలు చేయవచ్చు. వివిధ రకాల వ్యక్తులు పలు రకాల అవసరాలతో ఉద్యోగుల వద్దకు వస్తుంటారు. ప్రజా సేవకుడిగా వారితో మర్యాదపూర్వకంగా నడుచుకొని ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉంటున్నాయి. ఇలాంటి వాటిలో మార్పు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉద్యోగుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, వ్యక్తిగత వికాసానికి జాతీయ శిక్షణ విధానం(నేషనల్ ట్రైనింగ్ పాలసీ) కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులకు ఈ-లెర్నింగ్ శిక్షణ ఇచ్చేందుకు కుమురం భీం జిల్లా యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. ఈ నెల చివరి వరకు కాగజ్‌నగర్‌లోని జవహార్ నవోదయ పాఠశాలలో శిక్షణ ఇచ్చేందుకు 300 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు.



మారుతున్న కాలానికి అనుగుణంగా సాగినపుడే విధులను సమర్థవంతంగా నిర్వహించవచ్చు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పని చేసినపుడే మెరుగైన పాలనకు అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఉద్యోగులను సన్నద్ధం చేసే (మిగతా 7లో)



కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వెబ్‌సైట్

ఉల్లం'ఘనులు'..!

- కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్లు
- నేతల అండతో జోరుగా పైరవీలు..
- వత్తాసు పలుకుతున్న అధికారులు..
- గాడి తప్పిన ఐటీడీఏ గిరిజన విద్య

ఉట్నూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు ఇవ్వరాదని సుప్రీం కోర్టు చెప్పింది. కౌన్సెలింగ్ విధానం ద్వారా ఒకచోట పోస్టింగ్ ఇచ్చిన ఉపాధ్యాయునికి బదిలీలు లేకుండా అక్రమ మార్గంలో మరోచోటకు డిప్యూటేషన్‌పై పంపించొద్దని విద్యాహక్కు చట్టం పేర్కొంటోంది. ఈ రెండు విషయాలను ఉటంకిస్తూ.. 'తక్షణమే ఐటీడీఏ ఉపాధ్యాయులకిచ్చిన డిప్యూటేషన్లను రద్దు' చేయండంటూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఈ ఏడాది జూన్‌లో ప్రత్యేకమైన ఉత్తర్వులను జారీ చేశారు. అయినా ఉట్నూరు ఐటీడీఏ ఆధీనంలోని నాలుగు జిల్లాల గిరిజన సంక్షేమశాఖలలో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు కొనసాగుతున్నాయి. రద్దు చేయాల్సిందిపోయి మరిన్ని అక్రమ డిప్యూటేషన్లు కట్టబెట్టడంలో అవినీతి ఆరోపణలు వినబడుతున్నాయి. నిబంధనల అతిక్రమణతోపాటు ఉన్నతాధికారుల ఆదేశాల ఉల్లంఘన జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేతల అండతో డిప్యూటేషన్లు, ఇన్చార్జి వార్డెన్లుగా బాధ్యతల అప్పగింత వ్యవహారాల్లో జోరుగా పైరవీరులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

ఈనాడు పరిశీలన

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ఉట్నూరు ఆధీనంలో కుమురం భీం, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ ఈ నాలుగు జిల్లాలో గిరిజన సంక్షేమశాఖలు పనిచేస్తున్నాయి. వీటి ఆధీనంలో 123 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 904 గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు (మిగతా 7లో)



ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు

లోపలి పేజీల్లో

పంట ఎదగలేదని రైతు ఆత్మహత్య

తాంసి, న్యూస్‌టుడే: పంట ఎదగలేదని, చేసిన అప్పు తీరదని దిగులు చెందిన రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన బట్టు రమేశ్(35) తనకున్న ఎనిమిదెకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఇందుకోసం రూ.2 లక్షలకు పైగా అప్పు చేశారు. ఖరీఫ్ ఆరంభంలో వర్షం కురిసినా ఆ తర్వాత వర్షాల జాడ లేకపోవడంతో పంట ఎదగలేదు. చేసిన అప్పు తీరదని కుటుంబ సభ్యులతో ఎప్పుడూ అంటుండేవాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉన్న పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమేశ్ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు వివరించారు.


మృతి చెందిన రైతు రమేశ్

గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమంగా ఇంటి వద్ద నిల్వ ఉంచిన 5 కిలోల గంజాయిని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ రాజేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామానికి చెందిన బండారి నరేశ్ తన పొలంలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని సాగు చేస్తున్నాడు. మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిఘా ఉంచిన ఎక్సైజ్ అధికారులు శనివారం నిందితుడి ఇంటిపై దాడులు చేశారు. 5 కిలోల గంజాయి పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. గతంలో పొలంలో సాగు చేసిన గంజాయిని పొలంలో ఇంటి వద్ద నిల్వ ఉంచినట్లు విచారణలో తేలింది. నరేశ్‌ను అదుపులో తీసుకొని ఆయనపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. దాడుల్లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై లచ్చిరాం, సిబ్బంది నరేశ్, విఠల్, మహ్మద్ పాల్గొన్నారు.


పట్టుకున్న గంజాయి, నిందితుడితో ఎక్సైజ్ అధికారులు (కూర్చున్న వ్యక్తి నిందితుడు)

ఎలుగుబంటి దాడిలో ఒకరికి గాయాలు

బెజ్జూరు: బెజ్జూరు మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన బిబ్బెర విజయ్ అనే వ్యక్తి ఎలుగుబంటి దాడిలో గాయాలకు గురయ్యారు. శనివారం ఉదయం బిబ్బెర విజయ్ చేనుకు కాపలాగా వెళ్లారు. ఎలుగుబంటి పైపైకి రావడంతో విజయ్ చెట్టు ఎక్కుతుండగా కాలిని గాయపరిచింది. విజయ్ కేకలను గమనించిన పక్క చేనులో ఉన్న వ్యక్తులు పరుగెత్తుకు వచ్చారు. విజయ్‌ను ఎడ్లబండిలో ఇంటికి తీసుకు వచ్చారు. వైద్య చికిత్సల నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో సిర్పూర్ సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న బీట్ అధికారులు వందన, లక్ష్మి గాయాలకు గురైన విజయ్‌ను పరిశీలించారు. ఈ వివరాలను రేంజ్ అధికారి రామ్మోహన్‌కు తెలియజేస్తామని బీట్ అధికారి వందన తెలిపారు.


గాయపడిన విజయ్

మన్నూర్‌ను సందర్శించిన శిక్షణ ఐఏఎస్ అధికారిణి

మరుగుదొడ్ల నిర్మాణంలో 'వంద' శాతం సాధించడంపై గ్రామస్థులతో ముఖాముఖి

మన్నూర్(లోకేశ్వరం): మరుగుదొడ్ల నిర్మాణంలో 'వంద' శాతం ఘనత సాధించిన లోకేశ్వరం మండలంలోని మన్నూర్ గ్రామాన్ని శనివారం శిక్షణ ఐఏఎస్ అధికారిణి వల్లూరి క్రాంతి రెడ్డి సందర్శించారు. జోరువానలో గ్రామానికి చేరుకున్న అధికారిణి ముందుగా పంచాయతీ కార్యాలయానికి వెళ్లి గ్రామస్థులకు తను పరిచయం చేసుకుని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది.. అందుకోసం మీరు ఎవరెవరిని సంప్రదించారు.. నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా.. మీకు అధికారుల తరపున సాయం అందిందా.. లేదా.. నిర్మాణ సమయంలో ఆర్థికంగా ఎదురైన ఇబ్బందులను ఎలా అధిగమించారు.. మహిళలు ఎంతవరకు సహకరించారు.. నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారందరూ వాడుతున్నారా.. వాడని వారిని ఎలా ఒప్పించగలిగారు అనే విషయాలను నాయకులు, మహిళలు, యువకులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచి గొడిసెల వజ్ర, ఆమె భర్త శంకర్‌గౌడ్, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, అంగన్వాడీలు పై వివరాలన్నింటిని ఆమెకు వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో ముఖ్యంగా ఎదుర్కొన్న సమస్య బిల్లుల జాప్యమేనని, నిర్మాణం పూర్తయ్యాక ఆరు నెలల వరకు రూపాయి కూడా చెల్లించకపోవడంతో తామంతా ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించగా విషయం తెలుసుకున్న అప్పటి జిల్లా పాలనాధికారి జగన్మోహన్ చొరవ తీసుకుని బిల్లులు ఇప్పించారని, నిర్మించుకునేందుకు అప్పటి ఎంపీడీఓ గంగాధర్ తరచూ పర్యవేక్షిస్తూ మాలో ఆత్మవిశ్వాసం నింపారని వారు అధికారిణికి తెలిపారు. అనంతరం జోరువానలోనే కొన్ని ఇళ్లలోకి వెళ్లి మరుగుదొడ్లు వాడుతున్నారా.. పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ సాయిరాం, స్వచ్ఛభారత్ మిషన్ ప్రమోటర్ సుధీర్‌కుమార్, జిల్లా పాలనాధికారి కార్యాలయం అధికారి ఎజాజ్‌లున్నారు.


మన్నూర్ గ్రామస్థులతో వర్షంలోనే మాట్లాడుతున్న శిక్షణ ఐఏఎస్ అధికారిణి వల్లూరి క్రాంతి రెడ్డి

బాలిక అపహరణ కేసులో నిందితుల లొంగుబాటు

మామడ, న్యూస్‌టుడే: బాలిక అపహరణ కేసులో మామడకు చెందిన నిందితులు జాకీర్, అఫ్రోజ్ శనివారం లొంగిపోయినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. వారు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. న్యాయస్థానంలో హాజరు కావాలని నిందితులకు నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

తలమడుగు, న్యూస్‌టుడే: మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన మొట్టె మల్లయ్య(50) శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతికి సంబంధించి వివరాల కోసం ఎస్సై సుబ్బారావును సంప్రదించగా మృతికి గల కారణాలు, ఫిర్యాదు అందలేదని ఆయన పేర్కొన్నారు. విచారణ అనంతరం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఎదులాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఆర్గనైజర్ కస్తాల ప్రేమల హెచ్చరించారు. శనివారం ఆమె పట్టణంలోని క్రాంతినగర్ కాలనీలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లోని సరకు నిల్వ, చిన్నారులు, బాలింతలు, గర్భిణుల హాజరు దస్త్రాలను పరిశీలించారు. అనంతరం కేంద్రంలో నిల్వ ఉన్న సరకులను సైతం తనిఖీ చేశారు. పలు కేంద్రాల్లోని కార్యకర్తలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెతో పాటు కౌన్సిలర్ కొండ మీనా ఉన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల

వసతులు కల్పించాలని వర్షంలోనే విద్యార్థుల ఆందోళన

పాలనాధికారి ఇలంబరిది హామీతో విరమణ

నిర్మల్ గ్రామీణం: జిల్లా కేంద్రంలోని వెనకబడిన వర్గాల(బీసీ) బాలుర వసతి గృహంలో కనీస వసతులు కరవయ్యాయని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం, ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం జిల్లా పాలనాధికారి కార్యాలయం ఎదుట వర్షంలో తడుస్తూ రెండున్నర గంటల పాటు ఆందోళన చేపట్టారు. పాలనాధికారి ఇలంబరిది పలు శాఖల అధికారులతో సమావేశంలో ఉండటంతో ఆయన వద్దకు సిబ్బంది, అక్కడున్న పోలీసులు విద్యార్థులను కార్యాలయంలోకి అనుమతి ఇవ్వలేదు. దీంతో చేసేదిలేక విద్యార్థులు వర్షంలో తడుస్తూ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. పాలనాధికారి వచ్చి స్వయంగా మా గోడు వినాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ భీష్మించుకొని కూర్చున్నారు. బీసీ వసతి గృహం సంక్షేమాధికారి నర్సారెడ్డి ఆందోళన విరమించాలని సమస్యలు పరిష్కరిస్తామని నచ్చజెప్పినప్పటికీ విరమించలేదు. అనంతరం పోలీసులొచ్చి పాలనాధికారి కార్యాలయంలోకి ఐదుగురు రావాలని కోరారు. అందరం పాలనాధికారిని కలుస్తాం అందరికీ అనుమతి ఇవ్వాలని కొంత సేపు ఆందోళన కొనసాగించారు. ఎట్టకేలకు పాలనాధికారిని కలిసి తమ గోడు వెళ్లబోశారు. శిథిలావస్థలో ఉన్న భవనం నుంచి మరోచోటికి మార్చాలని, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని, సరైన భోజనం వసతికల్పించాలని, మంచినీటి వసతి, కల్పించాలని, వసతి గృహం ముందు మురుగునీరు తొలగించాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన పాలనాధికారి 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన కార్యక్రమం విరమించారు. ఆందోళన కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం శివాజీగౌడ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్, నాయకుడు అనుపూరం కల్యాణ్‌కుమార్, కిరణ్‌కుమార్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను పాలనాధికారి కార్యాలయంలోకి రావాలని కోరుతున్న పోలీసులు

ఘనంగా సంత్‌సేన్‌నాయి మహారాజ్ పుణ్యతిథి

ఉట్నూరు, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణుల కులగురువు సంత్‌సేన్‌నాయి మహారాజ్ పుణ్యతిథిని శనివారం ఉట్నూరులోని శ్రీశివరామగురు దత్త సాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాన్‌సింగ్ మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరై సంత్ సేన్‌నాయి గురువు జీవిత విశేషాలను వివరించారు. ఆయన చూపిన మార్గం అనుసరణీయమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్‌దూబె, నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పుండలిక్, రాచకొండ నవీన్, కోశాధికారి మల్లేష్, కుల పెద్దలు దేవయ్య, జి.వెంకటేష్, గురువయ్య, సచిన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ కార్యకర్తల సమావేశంలో భాజపా నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

కుభీరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని భాజపా జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని పార్డి(బి)లో పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత బస్టాండ్ ప్రాంతంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజరాజేశ్వరుని ఆలయంలో పూజలు చేశారు. పురోహితుడు దత్తాత్రి మహారాజ్ హారతి ఇచ్చి తీర్థప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడిన ఆమె అవినీతి రహిత పాలన భాజపాకే సాధ్యమన్నారు. తెరాస ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను వంచిస్తోందని ధ్వజమెత్తారు. తెరాస అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్ష కోట్లు నిధులు ఇచ్చిందని ఆమె చెప్పారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం హామీ ఇచ్చిన నియోజకవర్గంలో ఇప్పటికీ ఒక ఇళ్లుకూడ నిర్మాణానికి నోచుకోకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. గృహ నిర్మాణశాఖ మంత్రి నియోజకవర్గంలో రెండు పడకగదుల ఇళ్లకు పేదలు దూరమయ్యారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వం చిరువ్యాపారులకు జామీనులేకుండా అందిస్తున్న ముద్ర రుణాలపై విరివిగా ప్రచారం చేపట్టాలన్నారు. బ్యాంకు అధికారులు ముద్ర రుణాలకు నిరాకరిస్తే తనను సంప్రదించాలన్నారు. పసల్‌బీమా ప్రయోజనాలు, ప్రధానమంత్రి సురక్షబీమా, జీవన్‌జ్యోతి బీమా పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఓట్ల కోసమే సీఎంకేసీఆర్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చారని, జిల్లాల్లో దళితబస్తీ పథకంలో భూ పంపిణీ కలగానే మిగిలిపోయిందన్నారు. పేద దళితులకు భూమి ఎక్కడినుంచి సేకరించి పంపిణీ చేస్తారని ఆమె ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధ కల్పించటానికి ప్రధాని నరేంద్రమోదీ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో తీర్మానిస్తారని ఆమె చెప్పారు. 12వందల మంది యువకుల బలిదానాలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే కేసీఆర్ ఒక్కరే ఉద్యమం చేసి తెలంగాణ సాధించినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న నిరంతర విద్యుత్తు సైతం కేంద్రం పుణ్యమేనని అన్నారు. తెరాస ప్రభుత్వం మాటల గారడిని వీడి ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలన్నారు. అనంతరం పలువురికి పార్టీ కండువాలు కప్పి భాజపాలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జరి మహేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడిగం గంగాశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు పోశెట్టి, నాగమణి, నాయకులు లింబాద్రి, గడ్డం నారాయణ, పెర్క శంకర్, బీజేవైఎం మండల నాయకుడు యోగేశ్, పార్డి(బి)తో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో శనివారం మావల, ఆదిలాబాద్ అర్బన్ మండలాలకు చెందిన బాలబాలికల అండర్-14, 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా క్రీడాకారులు మాత్రం ఆటను కొనసాగించి తమ క్రీడా స్ఫూర్తిని చాటారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పోటీల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో క్రీడా సమాఖ్య కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొరెడ్డి పార్థసారథి, ఎన్.హరిచరణ్, పోటీల నిర్వాహకులు భూమన్న, విఠల్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శాస్త్రీ, జ్యోతి, సంగీత తదితరులు పాల్గొన్నారు.


వర్షంలోనే కబడ్డీ ఆడుతున్న ఆదిలాబాద్ అర్బన్ మండలం విద్యార్థులు

సిర్పూరు మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి భవనం ఇదే



పేరు ఘనం.. సేవలు కనం

- అందని అత్యాధునిక వైద్య సేవలు
- పట్టి పీడిస్తున్న నిపుణుల కొరత
- అందుబాటులో లేని వైద్య పరీక్ష యంత్రాలు
- ప్రతిపాదనలకే పరిమితమైన వంద పడకల పెంపు

సిర్పూరు(టి), న్యూస్‌టుడే

కాగజ్‌నగర్, కౌటాల, బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల రోగులకు ఏకైక ఆధారం సిర్పూరులోని సామాజిక ఆసుపత్రి. ఏ వ్యాధి వచ్చినా, ఏ ఆపదొచ్చినా ముందుగా వచ్చేది ఇక్కడికే. ఇలాంటి చోట జ్వరాలకు తప్ప ఇతర వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సౌకర్యాలు లేకపోవడంతో పేద ప్రజలకు శాపంగా మారింది. వివిధ సమస్యలతో ఎంతో ఆశతో ఇక్కడి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలందక తిరిగి పట్టణాలకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి. వంద పడకల పెంపు కలగానే మిగిలింది. పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. పేరుకే పెద్దాసుపత్రిగా ఉండి చిన్న వ్యాధులకు వైద్య సేవలు అందించలేని సామాజిక ఆసుపత్రిపై 'న్యూస్‌టుడే' కథనం..

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలందక రోగులు తిరిగి పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి సిర్పూరు ఆసుపత్రిలో కొనసాగుతోంది. ఆసుపత్రిలో ప్రస్తుతం మారిన సాంకేతిక కాలానికి అనుగుణంగా వైద్య పరీక్షల యంత్రాలు, పరికరాలు లేక పోవడంతో ఆర్థికంగా రోగులు చితికిపోతున్నారు. 1994లో సామాజిక ఆసుపత్రికి రూ.1 కోటితో భవన నిర్మాణం చేపట్టారు. ఆసుపత్రిలో ఉన్న శస్త్ర చికిత్సల గదిలో కుటుంబ నియంత్రణ చికిత్సలు తప్ప ఇతర సేవలందించిన దాఖలాలు లేవు. 2012లో చిన్న పిల్లల ఆరోగ్య సమస్యల చికిత్సల కోసం దాదాపు రూ.8 లక్షల వ్యయంతో (ఎన్‌బీఎస్‌యు) న్యూబార్న్ బేబీ స్టేప్యూలైజేషన్ యూనిట్ ఉపయోగంలో లేకుండా పోయింది. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టు ఖాళీగా ఉండటంతోనే నిరుపయోగంగా మారింది. ఆసుపత్రిలో మత్తు వైద్యుల పోస్టు ఖాళీగా ఉంది. జనరల్ ఫిజీషియన్ పోస్టు ఖాళీగా ఉంది. దంత వైద్య నిపుణుల పోస్టు ఖాళీగా ఉంది.



చాలీచాలని రోగుల పడకలు

వేధిస్తున్న వైద్యుల కొరత..

ప్రస్తుతం ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వైద్యులతో పాటు ఇటీవలనే పదవీ బాధ్యతలు తీసుకున్న స్త్రీల వైద్య, ఎముకల ప్రత్యేక వైద్య నిపుణుడు చెన్నకేశ్వర్‌రావు సేవలందిస్తున్నారు. సామాజిక ఆసుపత్రిలో కాలం చెల్లిన పరికరాలు ఉండటంతో ప్రస్తుతం సోకుతున్న డెంగీ రక్త కణాల తగ్గుదల వ్యాధి నివారణకు వైద్య పరీక్షల యంత్రాలు లేదు. గతంలో సలహా సంఘం సభ్యులు పరికరాల మంజూరుకు తీర్మానం చేసినా అమలు చేయలేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.



పెద్ద సంఖ్యలో వరుసలో వేచి ఉన్న రోగులు

అత్యవసర వైద్య చికిత్సల జాడే కరవు..

సామాజిక ఆసుపత్రిలో గర్భిణిలకు ప్రసవాలు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న ప్రసవాల సమయంలో అత్యవసర శస్త్ర చికిత్సలు చేసేందుకు పరికరాలు, యంత్రాలే లేకపోవడంతో ఇబ్బందులు పడి పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు ఇటీవలే స్త్రీల వైద్య నిపుణుల పోస్టు భర్తీ చేశారు. ఆపరేషన్ థియేటర్ గదిలో అత్యాధునిక పరికరాలు, యంత్రాలు మంజూరు చేస్తే ఈ ప్రాంత మహిళలకు మేలు జరుగుతుంది. సిర్పూరు సామాజిక ఆసుపత్రిలో రక్త కణాల తగ్గుదల పరీక్షల యంత్రాలు లేక పోవడంతో డెంగీ జ్వర లక్షణాలు కన్పించినా పట్టణ ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాల్సి వస్తోంది. దీంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు.

బోర్డుకే పరిమితమైన హోమియో వైద్యం

మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో అయూష్(హోమియో) వైద్య నిపుణుల పోస్టు భర్తీ కాకపోవడంతో సేవలందడం లేదు. కేవలం ఆసుపత్రి ముందు భాగంలో హోమియో ఆసుపత్రి పేరుతో బోర్డు ఉంది. ఇక్కడ ఇన్‌ఛార్జిగా కౌటాల హోమియో వైద్య సిబ్బంది అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు. కాని ప్రతి రోజు మాత్రం ఈ సేవలందడం లేదని స్థానికులు వాపోతున్నారు.



శిథిలావస్థకు చేరిన శస్త్ర చికిత్స గదిలోని యంత్రాలు

ప్రతిపాదనలు పంపాం.. పనులు ప్రారంభం అయ్యాయి



- చెన్నకేశ్వర్‌రావు, ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్

సిర్పూరు సామాజిక ఆసుపత్రిలో భవనం అత్యాధునికరణ పనులు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఇక్కడి సమస్యలను తెలిపాం. రానున్న రోజుల్లో సిర్పూరు సామాజిక ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలందించడానికి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నాం. రానున్న రోజుల్లో సిర్పూరు సామాజిక ఆసుపత్రి నియోజక వర్గానికి ఆదర్శంగా మారుతుంది.

స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉండాలి



- సుజాత, సిర్పూరు

ఇక్కడ స్త్రీలకు ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టు భర్తీ అయినా అత్యవసర సమయాల్లో, ప్రసవం సమయంలో సిజేరియన్ సౌకర్యం లేక పోవడంతో పేద మహిళలకు అత్యవసర వైద్య సేవల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. సిర్పూరు సామాజిక ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేకంగా స్కానింగ్ యంత్రం ఏర్పాటు చేయాలి. సిజేరియన్ శస్త్ర చికిత్సలను చేసేందుకు వైద్యులను అందుబాటులో ఉంచాలి.

పిల్లల వైద్యులను నియమించాలి..



- అక్రమ్, స్థానికుడు

సిర్పూరు సామాజిక ఆసుపత్రిలో పిల్లల ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టు భర్తీ చేయాలి. ఆసుపత్రిలో గతంలో నిర్మించిన న్యూబార్న్ బేబీ స్టేప్యూలైజేషన్ యూనిట్ ఉపయోగంలోకి తేవాలి. దీంతో ఈ ప్రాంతంలోని చిన్నారులకు వైద్య సేవలందుతాయి. ఉన్నతాధికారులు స్పందించాలి. ఈ ప్రాంతంలోని పేద ప్రజల పిల్లలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్య సేవల రూపకల్పన చేయాలి.



జిల్లా పాలనాధికారి చంపాలాల్‌కు వినతిపత్రం ఇస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

నూతన జిల్లాల వారీగా డీఎస్సీ ప్రకటించాలని ఆందోళన

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : నూతనంగా ఏర్పడిన జిల్లాల వారీగానే డీఎస్సీ నిర్వహించాలని డీఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శనివారం కలెక్టరేట్ ఎదుట డీఎస్సీ సాధన సమితి సభ్యులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారి చంపాలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడడం... పాలన కూడా నూతన జిల్లాలో జరుగుతున్న నేపథ్యంలో కొత్త ఉద్యోగాలు కొత్త జిల్లాల వారీగానే ప్రకటించాలన్నారు. ఉమ్మడి జిల్లా ఆధారంగా ఉద్యోగ ప్రకటనలు చేస్తే వెనుకబడిన జిల్లా నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కొత్త జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలని పాలనాధికారి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో డీఎస్సీ సాధన సమితి సభ్యులు సందీప్, అరుణ్, అజయ్‌కుమార్, రాజ్‌కుమార్, రవిందర్, సాయికిరణ్, వినోద్, సాయితేజ, అనసూయ, రాజుబాయి, కవిత తదితరులు ఉన్నారు.

పారదర్శకత పెరుగుతుంది

★ ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : పోలీసుల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెంచేందుకు 5ఎస్ విధానం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏఆర్‌హెడ్‌క్వార్టర్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో 5ఎస్ విధానాన్ని ప్రారంభించి అవలంబించాల్సిన విధానాన్ని వివరించారు. దీంతో బాధ్యతలు పెరిగి విధులు నిర్వహిస్తారన్నారు. 5ఎస్ అంటే సోర్టింగ్, సిస్టమైసేషన్, షైనింగ్, స్టాండరైజేషన్, సెల్ఫ్ డిసిప్లీన్‌లు పెరిగి సిబ్బంది, అధికారులు ఆత్మ విశ్వాసంతో పని చేస్తారన్నారు. తద్వారా పోలీసుల్లో ఒత్తిడి, కోపం, పనుల్లో జాప్యం పూర్తిగా తగ్గుముఖం పట్టి నాణ్యమైన సేవలు అందిస్తారన్నారు. జిల్లాలో సబ్ డివిజన్, సర్కిల్, పోలీస్ స్టేషన్‌ల వారీగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఫర్ యూ, విత్‌యూ ఆల్వేస్ అనేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థి మల్లేష్‌కు సన్మానం..

దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతారోహణ చేసిన స్థానిక పీటీజీ గురుకుల విద్యార్థి మల్లేష్‌ను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సన్మానించారు. ఎత్తైన పర్వతాన్ని ఎక్కి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఎవరెస్టు శిఖరం ఎక్కి మరింత పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ హబీబ్ ఖాన్, జిల్లా సీఐలు, ఎస్‌లు, పీఆర్‌ఓ మనోహర్ ఉన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



పంట పొలాల్లో నిండిన వర్షపు నీరు

దహెగాంలో భారీ వర్షం

దహెగాం, న్యూస్‌టుడే : మండలంలో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. రెండు రోజులుగా వర్షాలు కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుండటంతో పంటలకు మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి ఒర్రెలు, పొలం గట్లు కళకళలాడుతున్నాయి. కాలువల్లో నీరు పారింది.

ఆసిఫాబాద్

ఆశ్రమ పాఠశాల తనిఖీ

ఆసిఫాబాద్: మండలంలోని మోవాడ్ గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం గిరిజన శాఖ జిల్లా ప్రత్యేక అధికారి కళ్యాణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణానాయక్, ఏటీడబ్ల్యూఓ కనకదుర్గ, పాఠశాల హెచ్‌ఎం తిరుపతి, వార్డెన్ దామోదర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు అనార్‌పల్లిలో శివలింగం ప్రతిష్ఠాపన

కెరమెరి, న్యూస్‌టుడే: మండలంలోని అనార్‌పల్లిలో శివలింగం ప్రతిష్ఠాపనకు ఆలయం సిద్ధమైంది. ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో శివలింగం ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని ఉప ఎంపీపీ రాఠోడ్ గోవింద్‌నాయక్ అన్నారు.



పాటల రూపంలో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు

సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. శనివారం పట్టణంలోని వివేకానంద చౌక్, గాంధీ చౌక్, అంబేడ్కర్ చౌక్ వద్ద ప్రజా సంక్షేమ పథకాలను కళాకారులు పాటల రూపంలో పాడుతూ ప్రజలను ఆలోచింపజేశారు. కార్యక్రమంలో కళాకారులు గొడిసెల బాపు, ఎండీ ఇర్ఫాన్, సురేందర్, కృష్ణ, సమ్మయ్య, తిరుపతి, శిరీష, సంధ్య పాల్గొన్నారు.



సర్పంచి సరస్వతికి వినతిపత్రం ఇస్తున్న భాజపా నాయకులు, స్థానిక మహిళలు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బజారువాడీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ భాజపా ఆధ్వర్యంలో సర్పంచి మర్సుకోల సరస్వతి, పంచాయతీ కార్యదర్శి రుషికి వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపా మండల అధ్యక్షుడు ఖాండ్రే విశాల్ మాట్లాడుతూ బజారువాడీలో చేతి పంపు కొన్ని రోజుల నుంచి మరమ్మతులకు నోచుకోక కాలనీ వాసులతో పాటు పక్కన ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం వండటానికి తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి, ప్రధాన కార్యదర్శి నిర్మల, కోశాధికారి రాధిక, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పార్వతి, సోపియా, పర్వీన్, సిమ్రాన్, సల్మా, పరజ్వన తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

ఘనంగా సంత్ సేనామహరాజ్ వర్ధంతి

కెరమెరి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం సంత్ సేనామహరాజ్ వర్ధంతిని నాయీబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణుల దుకాణాలు బంద్ పాటించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, సభ్యులు అశోక్, సతీష్, బాలేశ్, బాపమ్మ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మూగ వేదన.. అరణ్య రోదన

మృత్యువాత పడుతున్న రాయితీ గొర్రెలు ✷ పంపిణీ చేశారు.. చేతులు దులుపుకొన్నారు
పట్టించుకోని పశువైద్య సిబ్బంది



బంబారలో మృతిచెందిన గొర్రె

ప్రభుత్వం గొల్ల కుర్మలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో రాయితీ గొర్రెల పథకాన్ని ప్రవేశపెట్టింది. గొర్రెలను పంపిణీ చేసింది. కానీ ఆ ఆనందం ఎంతో కాలం నిలవడం లేదు. పంపిణీ చేసిన గొర్రెలు రోగాల బారిన పడుతూ మృత్యువాత పడుతున్నాయి. కళ్ల ముందే చనిపోతుంటే వారు తల్లడిల్లుతున్నారు. స్థానికంగా పశు వైద్య సిబ్బంది అందుబాటులో లేక కాగజ్‌నగర్‌కు పరుగులు తీస్తూ మందులు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికే మండలంలో 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

వాంకిడి, న్యూస్‌టుడే: గొర్రెల పథకం కింద ప్రభుత్వం పంపిణీ చేసిన జీవాలు రోగాల పాలవుతూ సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. నెల రోజుల వ్యవధిలో మండలంలోని బంబార, ఖమాన, వాంకిడిలలో 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెల పంపిణీపై చూపించిన శ్రద్ధ ఆనక పంపిణీ చేశాక వాటి ఆరోగ్యం విషయంలో పశువైద్య శాఖాధికారులు పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రోగాల బారిన పడిన గొర్రెలకు సకాలంలో వైద్య చికిత్సలు అందకపోవడంతోనే మృత్యువాత పడుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గొర్రెల మంద

అందుబాటులో లేని పశు వైద్యులు..

మండలంలోని బంబార, ఖమాన, వాంకిడి, ఇంధాని, ఖిరిడి గ్రామాల్లో మొదటి విడతగా 151 యూనిట్లకు లక్కీ డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీటిలో ఇప్పటి వరకు 123 మందికి 2583 జీవాలను రాయితీపై అందజేశారు. వీరికి పక్కనే గల మహారాష్ట్ర నుంచి గత జూన్‌లో జీవాలను కొనుగోలు చేసి ఇచ్చారు. కొంత కాలం బాగున్నప్పటికి ఆ తర్వాత గొర్రెలకు పుర్రు కొట్టడం, చెవులకు పుండ్లు, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి మృత్యువాత పడుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంబారలోనే 14 మంది లబ్ధిదారులకు చెందిన 26, ఖమానలో 2 గొర్రెలు ఇప్పటికే మృత్యువాత పడ్డాయి. మొదట్లో పశు వైద్య సిబ్బంది వచ్చి కొంతమందికి మందులు ఇచ్చి వెళ్లారే తప్ప నేటికి గ్రామాలను సందర్శించ లేదని పేర్కొంటున్నారు. రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయని చెప్పిన పశు వైద్య సిబ్బంది పట్టించుకోవటం లేదని వాపోయారు. దీంతో కాగజ్‌నగర్ పట్టణం నుంచి మందులు కొనుగోలు చేసుకుని స్వయంగా మందులు వేసుకుంటున్నారు. తెలిసి తెలియని వైద్యంతో గొర్రెలకు సోకిన రోగాలు నయం కాక మృత్యువాత పడుతుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పశు వైద్య సిబ్బంది పర్యవేక్షించి ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు జరిపితే తాము నష్టపోయే వారం కాదని పేర్కొంటున్నారు.

రోగాల బారిన పడుతున్నా.. సిబ్బంది జాడలేదు

- ఉడుతల అంకన్న, బంబార



ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన గొర్రెలు రోగాల బారిన పడుతున్నా పశు వైద్య సిబ్బంది పట్టించుకోవటం లేదు. ఏనాడు గ్రామాలకు వచ్చి వైద్య చికిత్సలు చేయలేదు. మేమే స్వయంగా కాగజ్‌నగర్ నుంచి మందులు కొనుగోలు చేసి చికిత్సలు చేయిస్తున్నాం. వాంకిడి పశు వైద్యశాలకు వెళితే మీ పరిధి ఇంధాని పశు వైద్యశాల కిందికి వస్తుందని అక్కడి వెళ్లాలని సూచిస్తున్నారు. 20 కిలోమీటర్ల దూరంలోని ఇంధానికి వెళ్లలేకపోతున్నాం.

గొర్రెలు చచ్చినా పటించుకోవటం లేదు

- కుచ్చుల నానయ్య, ఖమాన



మమ్మల్ని ఆదుకోవటానికి రాయితీపై గొర్రెలను పంపిణీ చేయడం సంతోషకరం. గొర్రెలను పంపిణీ చేశాక వాటి బాగోగులు ఎవరూ పట్టించుకోవటం లేదు. రోగాల బారిన పడుతూ చనిపోతున్నాయి. నాకొచ్చిన యూనిట్‌లో రెండు గొర్రెలు రోగంతో చనిపోయాయి. పశు వైద్య శాఖ సిబ్బంది గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఎప్పటికప్పుడు చికిత్సలు అందిస్తే బాగుంటుంది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చనిపోయిన గొర్రెలకు బీమా వచ్చేలా చూడాలి.

మందులు పంపిణీ చేశాం

- శివప్రసాద్, పశు వైద్యాధికారి, ఇంధాని

వర్షాకాలంలో సాధారణంగా గొర్రెలు, మేకల్లో గాలికుంటు, పుర్రు కొట్టడం, కాళ్లకు సంబంధించిన రోగాలు వస్తుంటాయి. రోగాల బారిన పడిన జీవాలను మందకు పంపకుండా శుభ్రంగా ఉంచుతూ చికిత్సలు జరపాలి. అప్పుడు కోలుకుంటాయి. మండలంలో గొర్రెలు పంపిణీ చేసిన గ్రామాల్లో మందులను తీసుకవెళ్లి లబ్ధిదారులకు అందజేశాం. మృత్యువాత పడుతున్న విషయం కొంత మంది తెలిపారు. మృతి చెందిన వాటికి బీమా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఎస్‌బీఐ చెస్ట్ బ్యాంకును తరలించవద్దని వినతి

ఆసిఫాబాద్ పట్టణం: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్‌బీఐ చెస్ట్ బ్యాంకును కాగజ్‌నగర్‌కు తరలించ వద్దని స్థానిక వ్యాపారులు, ఖాతాదారులు జిల్లా పాలనాధికారి చంపాలాల్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో వ్యాపారులు మాట్లాడుతూ గత 60 ఏళ్ల నుంచి ఆసిఫాబాద్‌లో ఉన్న ఎస్‌బీహెచ్ చెస్ట్ బ్యాంకును కాగజ్‌నగర్‌కు తరలించేందుకు బ్యాంకు అధికారులు ఆలోచనలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకుల్లో ఉన్న సౌకర్యాలు ఇతర బ్యాంకుల్లో లేవని ఖాతాదారులు వాపోయారు. నూతనంగా ఏర్పడిన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రైస్ మిల్లు, కాటన్ మిల్లు వంటి పరిశ్రమలు, మార్కెట్ యార్డు ఉన్న నేపథ్యంలో చెస్ట్ బ్యాంకును కాగజ్‌నగర్‌కు తరలిస్తే ఉద్యోగుల జీతాలకు, రైతులకు డబ్బులు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పునరాలోచించి ఎస్‌బీఐ చెస్ట్ బ్యాంకును ఆసిఫాబాద్‌లోనే కొనసాగించాలని పాలనాధికారి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, స్థానిక వ్యాపారులు తాటిపెల్లి అశోక్, దిలీప్, రఫీక్, గౌతమ్‌చంద్, సంజీవ్, రుపేష్ తదితరులు ఉన్నారు.



పాలనాధికారి చంపాలాల్‌కు వినతిపత్రం అందజేసిన వ్యాపారులు

నాలుగో రోజు కొనసాగిన ఇంటింటి సర్వే

వాంకిడి, న్యూస్‌టుడే : రైతుల పట్టా భూముల సర్వేలో భాగంగా మండలంలో చేపట్టిన పట్టాదారు ఇంటింటి సర్వే శనివారం నాలుగోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా వెల్గి, సవ్వాతి, ఇంధాని గ్రామపంచాయతీలోని గ్రామాల్లో రెవెన్యూ అధికారుల బృందం సర్వే చేపట్టారు. వీఆర్వోలు కనకేశ్వర్, శ్రీనివాస్, సురేష్‌లు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెన మండలంలోని కిష్టాపూర్, తక్కళ్లపల్లి గ్రామాల్లో శనివారం పట్టాదారు ఇంటింటి సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రైతుల భూమి వివరాలు పకడ్బందీగా ఉండాలన్నా ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే ప్రారంభించిందన్నారు. వీఆర్వోలు ఇంటింటికి వెళ్లి పట్టా పాసు పుస్తకం వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సర్వేలో వీఆర్వోలు ధోనీ బాపు, ఓమ్‌లాల్, వాసుదేవ్, మల్లేష్ పాల్గొన్నారు.



వెల్గిలో వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సీఆర్టీలకు సత్వరమే వేతనాలు చెల్లించాలి

జైనూరు: జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమోన్నత పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీలకు సత్వరమే వేతనాలు చెల్లించాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాధవ్ మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం ఆయన జైనూరులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీలకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం సరికాదన్నారు. చాలీచాలనీ వేతనాలతో ఉద్యోగం చేస్తూ అర్ధకాలితో అలమటిస్తూ కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వినోద్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్

సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన: జిల్లాలోని కుమ్మరి కులస్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అటవీ శాఖ మంత్రి జోగు రామన్న, ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛను ఇవ్వాలని, కుమ్మరి మట్టి కోసం గ్రామంలో 3 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు.

మధురమైన జ్ఞాపకాలు పదిలం

జైనూరు, న్యూస్‌టుడే: క్షణంలో మాయమైపోయే జ్ఞాపకాలను పదికాలల పాటు పదిలంగా బంధించడమే ఛాయాచిత్రాల గొప్పతనమని ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు రాజేందర్ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూరు, సిర్పూరు(యు), లింగాపూర్, కెరమెరి మండలాల ఫొటోగ్రాఫర్లు ఆత్రం మాధవ్, బుతాడే కిరణ్, కృష్ణ, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్ సంఘం సభ్యులు



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

రెబ్బెన: రెబ్బెన మండలంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణలో కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి నాగమణి మాట్లాడారు. ఫొటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు అంబాలపు అశోక్, ఉపాధ్యక్షుడు కొర్రాల కుమారస్వామి, ఆవిడపు గోపి, ప్రధాన కార్యదర్శి బొమ్మెల్ల ఆశన్న, కోశాధికారి తెలుకుంట్ల ప్రకాష్, గౌరవాధ్యక్షుడు సబ్బని మొగిళి, సభ్యులు దుర్గం మల్లేష్, పత్తె రాజు, ఇగురపు సంజీవ్‌కుమార్, తిరుపతి, ప్రకాష్, దయానంద్, రాజు, కిరణ్, ప్రమోద్, సాయి, గణేష్ జైశ్వాల్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఉపాధి కల్పించాలని వినతి

ఆసిఫాబాద్ పట్టణం: ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫొటోగ్రాఫర్లకు అవకాశం ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరుతూ ఆసిఫాబాద్, వాంకిడి మండలాల ప్రొఫెషన్ ఫొటో, వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా పాలనాధికారి చంపాలాల్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుంచి ఈ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 10 మందితో ప్రారంభమైన ఈ అసోసియేషన్ నేడు 150 మందికి చేరిందన్నారు. తమ వృత్తికి ప్రభుత్వ పరంగా ఎటువంటి ప్రోత్సహకాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తమకు కెమెరాలపై రాయితీ అందించాలని, అసోసియేషన్ కోసం స్థలం కేటాయించాలని, ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఆగష్టు 19న అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పాలనాధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వినయ్, రాజు, సంతోష్, నరేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నంబాల పాఠశాలకు శుద్ధజల యంత్రం కోసం విరాళం

రెబ్బెన, న్యూస్‌టుడే: రెబ్బెన మండలం నంబాల ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు శుద్ధ జల యంత్రం కొనుగోలు కోసం అదే గ్రామానికి చెందిన రత్నం హిమాకర్ నగదు అందజేశారు. శనివారం పాఠశాల ఆవరణలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రత్నం హిమాకర్ తన తల్లిదండ్రులు రత్నం పోచయ్య, మల్లుబాయిల జ్ఞాపకార్థం శుద్ధ జల యంత్రం కోసం అయ్యే నగదును పాఠశాల యాజమాన్యానికి విరాళంగా అందజేశారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు కూర్చోడానికి నాలుగు తివాచీలు, ఒక షామీయాను ఆయన అందజేశారు. అయిదేళ్లుగా విద్యార్థుల కోసం బెంచీలను ఇస్తూనే ఉన్నారు. పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా దాత హిమాకర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారాన్ని అందించాలనే ఉద్దేశంతో విరాళాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కమిటీ అధ్యక్షుడు దెబ్బటి సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఆర్‌కె ప్రసాద్, సభ్యుడు రత్నం సుందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాల యాజమాన్యానికి నగదు అందజేస్తున్న దాత రత్నం హిమాకర్

రాష్ట్ర డీఎస్సీ అభ్యర్థుల సంఘం ఉపాధ్యక్షునిగా రాజ్‌కుమార్



రెబ్బెన, న్యూస్‌టుడే : రెబ్బెన మండలం గోలేటికి చెందిన దుర్గం రాజ్‌కుమార్‌ను డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలవాల మధుసుదన్ తెలిపారు. ఆయన గత కొంతకాలంగా డీఎస్సీ అభ్యర్థుల కోసం పోరాడుతుండటంతో, సేవలను గుర్తించి పదవీ ఇచ్చినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన దుర్గం రాజ్‌కుమార్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ ప్రకటించే వరకు అభ్యర్థుల తరపున ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. 31 జిల్లాలోని అభ్యర్థులకు అందుబాటులో ఉంటా, అన్ని జిల్లాల వారికి సమన్యాయం జరిగేలా డీఎస్సీ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తనకు రాష్ట్ర పదవీ అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు మధుసుదన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్లో మొదలైన పొలాల పండగ సందడి

ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పొలాల పండగ సందడి అప్పుడే మొదలైంది. జిల్లా కేంద్రంలో శనివారం వారాంతపు సంత కావడంతో పల్లె ప్రజలంతా ఈ నెల 21న నిర్వహించుకోబోయే పొలాల అమావాస్య పండగ సరకుల కొనుగోలుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గ్రామీణులు మార్కెట్లో కొనుగోళ్లు జరపడంతో దుకాణాల వద్ద రద్దీ కనిపించింది. పండగ రోజు ఎద్దులకు అవసరమయ్యే అలంకరణ వస్తువులు, కిరాణా సామగ్రి కొనుగోలుతో దుకాణాలు సందడిగా మారాయి. మహారాష్ట్ర సరిహద్దున ఉన్న ఈ జిల్లాలో పొలాల పండక్కి ప్రత్యేకత ఉంది. ఖరీఫ్ పనుల్లో అలసిపోయిన ఎద్దులను పండగ రోజున ప్రత్యేకంగా వాగు నీటితో కడిగి రంగులు, పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. గంటలు, గజ్జెలు, జూల్లు వేసి హరహర మహాదేవ్ అంటూ ఆలయాల వద్దకు ప్రదర్శనగా తీసుకెళ్తారు. పిండివంటలు చేసి ఆరగింపు చేస్తారు. మహాశివుని కరుణతో పంటలు బాగా పండాలని, రోగాల బారినపడకుండా సల్లంగా ఉండాలని ప్రార్థిస్తారు.



ఎద్దుల అలంకరణ సామగ్రి అమ్మకాల దుకాణాల వద్ద రైతులు

జైనూరు: ఏజెన్సీలో పొలాల అమవాస్య సందడి నెలకొంది. బసవన్నల ప్రీతిపాత్రమైన పొలాల పండుగ మరో రెండు రోజులు ఉండటంతో పలు దుకాణాలు ఎడ్ల అలంకరణ వస్తువులతో ముస్తాబయ్యాయి. శనివారం జైనూరు మండల కేంద్రం వారపు సంతను తలపించింది. జైనూరు, సిర్పూరు(యు), లింగాపూర్, తిర్యాణి మండలాల నుంచి మారుమూల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ప్రధాన వాణిజ్య కూడిలి కిక్కిరిసిపోయింది.

ఎంఆర్ టీకాతో సంపూర్ణ ఆరోగ్యం

జైనూరు, న్యూస్‌టుడే : బాలల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం కొత్తగా ఎంఆర్ టీకాను ప్రవేశపెట్టిందని ఈ టీకా వేయడంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంవంతులుగా ఉంటారని వైద్యాధికారి సాగర్ పేర్కొన్నారు. శనివారం రుబెల్లా, తట్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గుల్షన్ ఉర్దూ మాధ్యమం పాఠశాలలో పిల్లలకు టీకాలు వేసి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సాగర్ మాట్లాడుతూ బాలబాలికల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఎంఆర్ టీకా ఎంతో దోహదపడుతుందన్నారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలందరికీ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వినోద్, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు ఎంఆర్ టీకాలు వేసి ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న వైద్యాధికారి సాగర్

లక్ష్యం మేరకు టీకాలు వేయాలి

ఆసిఫాబాద్: జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఎంఆర్ టీకాలను పిల్లలకు వేయాలని డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి, ఎంఆర్ టీకా కార్యక్రమ జిల్లా ఇన్‌ఛార్జి ఆజ్ఞాన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యలుంటే వెంటనే జిల్లా వైద్య శాఖ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఆయన వెంట సామాజిక జిల్లా ఆరోగ్య అధికారిని విజయలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు శ్యాంలాల్, సహాయకుడు ఉత్తమ్ ఉన్నారు.



విద్యార్థిని అడుగుతున్న జిల్లా ఇన్‌ఛార్జి ఆజ్ఞాన్

హనుమాన్ ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు

రెబ్బెన: రెబ్బెన మండలం గోలేటిలోని హనుమాన్ ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శనివారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో గోలేటి-1 ఎంపీటీసీ సభ్యురాలు లావుడ్య మురళీబాయి, వార్డు సభ్యురాలు సుశీల, మహిళలు సాగరమ్మ, అనసూర్య, కళావతి, అన్నపూర్ణ, గణిత, నిర్మల, సుగుణ, నీల, లక్ష్మిప్రసన్న, వైశాలీ, పాల్గొన్నారు.



గోలేటి హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

ఆసిఫాబాద్ అర్బన్: శ్రావణమాస చివరి శనివారం జిల్లా కేంద్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కేస్లాపూర్ వీరాంజనేయస్వామి ఆలయానికి సూర్యాస్తమయానికి ముందు నుంచే భక్తుల తాకిడి పెరిగింది. ఆలయ ప్రధాన ఆర్చకుడు వఝుల శిరీష్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఢిల్లీ విజయ కుమార్‌శర్మ, బండుశర్మలు స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి మహామంత్ర పుష్పం, మంగళహారతులిచ్చారు. తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఆలయ ప్రాంగణంలోని నవగ్రహదేవతా విగ్రహాల వద్ద కూడా భక్తుల పూజలతో రద్దీగా మారింది. పట్టణంలోని బజార్‌వాడి భక్తాంజనేయ ఆలయం, బ్రాహ్మణవీధి హన్మాన్ ఆలయం, జన్కాపూర్ కోదండ రామాలయం, శివకేశవాలయం, బూరుగూడలోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయాలు భక్తుల తాకిడితో సందడిగా మారాయి.

ఎస్సీ వర్గీకరణ చేపట్టకూడదని వినతి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ డా. బీ.ఆర్. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. మొదట అంబేడ్కర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద బైఠాయించారు. జిల్లా సంయుక్త పాలనాధికారి అశోక్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య, డా. బీ.ఆర్. అంబేడ్కర్ కేంద్రకమిటీ అధ్యక్షుడు ఎం.అశోక్, ప్రధానకార్యదర్శి పి. ఆత్మారాం, సభ్యులు శ్యాంరావు దుర్గె, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జేసీ అశోక్‌కుమార్‌కు వినతి ఇస్తున్న సంఘ సభ్యులు

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Vehicle for Sale AP01N 4572 TVS Scooty Pep+ BS3 మోడల్ అమ్మకానికి కలదు. Cell: 99498 18299.

BUSINESS SERVICES

నిరుద్యోగులకు శుభవార్త: కేవలం 13000/- పెట్టుబడితో Anti Theft Alarm Locks మార్కెటింగ్ చేస్తూ నెలకు 7000/- సంపాదించుకునే అద్భుతమైన అవకాశం. సెల్: 80082 63567.

HDFC లైఫ్‌లో ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్ కావలెను. హౌజ్‌వైఫ్స్, RMP's, ప్రైవేట్ టీచర్స్, రిటైర్డ్ పర్సన్స్, కేబుల్ ఆపరేటర్స్ etc. ✆: 9848253975.

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

COMPUTER

HARDWARE

ఇప్పుడు కంప్యూటర్ స్వంతం చేసుకోవడం చాలాసులభం. అత్యంత తక్కువ & హైదరాబాద్ ధరలకే కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్ & కంప్యూటర్ ఆక్సిస్సొరీస్. (న్యూ & కంపెనీ రేఫర్బిషెడ్). 5999/- నుండే కంప్యూటర్లు 8999/-నుండే ల్యాప్‌టాప్లు. కంప్యూటర్ & ప్రింటర్ సర్వీస్ నందు 15 సం.ల అనుభవం. డాక్టర్ కంప్యూటర్స్, గంగారెడ్డి X రోడ్స్, మంచిర్యాల, 95055 56600.

COMPUTER EDUCATION

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సుల్లో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

B.Sc నర్సింగ్/ GNM నర్సింగ్ కోర్సుల అడ్మిషన్ కొరకు సంప్రదించగలరు. Ph: 84640 46424/ 83096 03562.

డిజిటల్ మార్కెటింగ్ కోర్స్ నేర్చుకుని మూడు నెలలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పొందండి మా ప్రత్యేకతలు ప్లేస్‌మెంట్ అసిస్టెన్స్ రెస్యూమ్ రైట్టింగ్ అసిస్టెన్స్ ఇంటర్వ్యూ టిప్స్ వివరాలకు తిరుపతి- 7799555346

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

HEALTH CARE

HOME NEEDS

PEST CONTROL

మీరు కట్టిన, కట్టబోయే బిల్డింగ్‌లకు చెద పురుగుల నుండి 5-10 సం॥ గ్యారెంటితో కెమికల్ ట్రిట్‌మెంట్ చెయ్యబడును. Cell: 98662 07035, 99083 32566.

REAL ESTATE

HOUSE FOR SALE

28 లక్షల 50 వేలకు B.B.నగర్ దగ్గరలో HMDA గే॥ కమ్యూనిటిలో Indp 2 BHK ఇంట్లో A/c, T.V, ఫుల్‌ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

శామీర్‌పేట దగ్గర విల్లాప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టి సమీపంలో సాయికుంట ఏరియాలోని East Face, East- North Face ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మకానికి కలవు. 1175 Sf. x 150 Sq.yards. Cell: 83330 99977.

మంచిర్యాల లోకాలిటీ జన్మభూమినగర్‌లో కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రక్కన 150 గ॥లలో ఉన్న G+2, 3 అంతస్తులు ఉత్తరం ఫేసింగ్ 20 ft. రోడ్ నెలకు 20,000/- కిరాయి వచ్చే ఇల్లు అమ్మబడును. Cell: 89198 77423, 93939 09007.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Patta Land Battisawargan Shivvaru, Ponnari, Best Lay out for Colleges. Cell No. 97042 94925, 83416 56031.

ఫ్లాట్ అమ్మబడును/ కిరాయికి ఇవ్వబడును. మంచిర్యాల హైటెక్ సిటీలో లోటస్ రెసిడెన్సీ నందు 1500 Sft., ట్రిబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మకానికి/ కిరాయికి కలదు. సంప్ర: 98661 12716.

హైదరాబాద్‌లో హయత్‌నగర్, బాటసింగారం, మౌంట్‌ఓపెర, తొర్రూర్, కోహెడ మజీద్‌పూర్, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945 / 9393523941

మంచిర్యాల జిల్లాలో ఇండిపెండెంట్ ఇండ్లు, ఓపెన్ ఫ్లాట్స్, అపార్ట్‌మెంట్స్, వ్యవసాయ భూములు కొనబడును మరియు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు.(Timings-10AM TO 5PM). Cell: 80082 63567.

మైనేని డవలపర్స్ వారి తెలంగాణ తిరుపతి యాదగిరి గుట్టకు ఆనుకొని DTCP అప్రూవ్డ్ గే॥ కమ్యూనిటీ లే అవుట్‌లో ప్లాట్లు 75 % లోన్ స్పా॥రి॥ & EMI's ✆ 7396241418

LEASE/RENT

హైటెక్‌సిటీ మంచిర్యాలలో అన్ని వసతులతో (2 ACs, Fridge, Geyser etc) గల ఇల్లు (2 BHK) లీజుకు/ కిరాయికి/ సేల్స్‌కు ఇవ్వబడును. లీజు: Rs. 7,00,000/- Fixed. రెంట్: 10,000/- Fixed. Sale: Rs. 26 Lacks Fixed. Cont: 95733 71480.

WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766

JOBS

B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

Wanted Teacher's Maths, Science (Primary), Biological Science, PET (High School) E/M. Manchirial. Cell: 91549 36444.

Wanted Chemistry and EEE Lecturers to teach Diploma & Engineering Students. Contact: Cell: 97046 06787.

Wanted Teachers for High School. English primary, Science & Telugu. Quli: PG + B.Ed. Fluence in English must. Lady Warden. Cont: 99596 34255, 92473 31001.

10th PASS/ FAIL నెలకు 15,000/- మించి జీతం. ఉండడానికి రూము + భోజనం ఉచితం. No Fees. వయస్సు 18 నుండి 40 సం॥ లోపువారు కావలెను. ✆ 73973 25255.

మంచిర్యాలలోని శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్‌లో పని చేయుటకు యువతి/ యువకులు కావలెను. సంప్ర: 98491 41430.

మంచిర్యాల మరియు పరిసర ప్రాంతాలలో సిగరేట్ సెల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు కావలెను. జీతం నెలకు 10,000/- ఆపైన సంపాదన డబ్ల్యు.డి. 73967 84705, 91601 23000.

మంచిర్యాలలోని ప్రముఖ కంటి అసుపత్రిలో పనిచేయుటకు (M/F) కాంపౌండర్స్ కావలెను. Male కాంపౌండర్స్‌కి ప్రాధాన్యత. సెల్: 99598 23411, 98668 53205.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

మంచిర్యాల: తిరుమల డెంటల్ కేర్ హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. మంచిర్యాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 96039 61472

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

మంచిర్యాల పట్టణంలోని నీలకంఠ బాయ్స్ హాస్టల్ & మెస్ నందు పనిచేయుటకు వంటమనిషి మరియు వర్కర్స్ కావలెను. Cell: 80082 78595, 81799 86182.

హోలిస్టిక్ హోమియోకేర్ మంచిర్యాల నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు (Degree), కాంపౌండర్స్ (Inter), ఆఫీస్ బాయ్స్ (10th) ఫుల్ టైం/పార్ట్ టైం కావలెను. సంప్ర: 99637 00800, 08736-250800.

Need Faculties for Computer Retail Sales Nursing English to Nirmal (Salary Negotible) Brightlight society. ✆: 9989717587/ 8939883472, bala.blsngo@gmail.com.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు Supervisors, Helpers, Incharges కావలెను. జీతం: 16,000+ O.T కలదు. రూం+ భోజనం ఫ్రీం. Cell: 81253 05238.

మంచిర్యాలలోని ధర్మరాజు హాస్పిటల్‌లో పనిచేయుటకు O.T. అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT, MLT), ANM, GNM సిస్టర్స్, మెడికల్ షాపు కొరకు ఇంటర్ చదివినవారు కావలెను. సెల్: 94406 94858.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

MARKETING / SALES

Wanted Marketing Executives for a Reputed Photo, Album Printing Digital Press. Two Wheeler Must. Nirmal, Adilabad. Candidates Preffer. 89770 77736/ 9100235553.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి చంపాలాల్, పక్కన జేసీ అశోక్‌కుమార్

లక్ష్య సాధనలో అధికారులు భాగస్వాములు కావాలి

పాలనాధికారి చంపాలాల్

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న తెలంగాణకు హరితహారంలో భాగంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లక్ష్య సాధనలో అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా పాలనాధికారి చంపాలాల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఉన్నతాధికారులతో హరితహారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్ధేశించిన 1 కోటి 10 లక్షల మొక్కల లక్ష్యాన్ని అధికారులు సమన్వయంతో అధిగమించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 62 లక్షల మొక్కలను మాత్రమే నాటి రాష్ట్రంలో వెనుకబడి ఉందన్నారు. హరితహారంలో భాగంగా ఈ నెల 23న జిల్లా వ్యాప్తంగా 'ఇంటింటికి మొక్కలు నాటే దినోత్సవం'గా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని, దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములై జయప్రదం చేయాలన్నారు. సమీక్షలో జిల్లా సంయుక్త పాలనాధికారి అశోక్‌కుమార్, జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి కదం సురేష్, డీఆర్‌డీఏ శంకర్, జిల్లాలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులు, ఏపీఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు జేబీ పౌడెల్

భాజపాతోనే ఒప్పంద కార్మికులకు వేతనాల పెంపు

జిల్లా అధ్యక్షుడు జేబీ పౌడెల్

రెబ్బెన, న్యూస్‌టుడే: సింగరేణిలో పని చేసే ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలను భాజపా అమలు చేయించిందని భాజపా జిల్లా అధ్యక్షుడు జేబీ పౌడెల్ పేర్కొన్నారు. శనివారం గోలేటిలోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులలో గత నెలలో కనీస వేతనాల మండలి కమిటీ కేంద్ర అధ్యక్షుడు ఆవుల గోవర్ధన్ పర్యటించి, ఒప్పంద కార్మికుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారన్నారు. కేంద్ర మంత్రి దత్తాత్రేయ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, కనీస వేతనాల మండలి అధ్యక్షుడు గోవర్ధన్‌తో పాటు తాను దిల్లీలోని బొగ్గు గనుల శాఖ మంత్రి గోయల్‌ను కలిసినట్లు తెలిపారు. సింగరేణిలో కనీస వేతనాలు అమలు చేయాలని కోరగా, స్పందించిన ఆయన సమాన పనికి సమాన వేతనం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం భాజపా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. సింగరేణిలో ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాజపా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు యలమంచిలి సునీల్‌చౌదరి, అసెంబ్లీ కన్వీనర్ గుల్బుం చక్రపాణి, ఎంపీటీసీ సభ్యుడు మద్దెల సురేందర్‌రాజు, మండలాధ్యక్షుడు కుందారపు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్రాజు రాంబాబు పాల్గొన్నారు.

పిల్లలకు తప్పని సరిగా ఎంఆర్ టీకా వేయించాలి

రెబ్బెన, న్యూస్‌టుడే: పిల్లలను వ్యాధుల నుంచి రక్షించేందుకు తప్పకుండా మీజిల్స్ రూబెల్లా టీకాను వేయించాలని జిల్లా వైద్యాధికారి సుబ్బరాయుడు అన్నారు. శనివారం మండలంలోని లేతన్‌గూడ, నక్కలగూడ, గంగాపూర్ పాఠశాలలో కొనసాగుతున్న ఎంఆర్ టీకా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లాలో 1,67,450 మంది పిల్లలకు టీకా ఇచ్చే లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి విధిగా ఎంఆర్ టీకా వేయించుకోవాలన్నారు. టీకా వేయించుకోవడంతో పిల్లలకు వచ్చే పలు వ్యాధులు నయం అయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని పాఠశాలలోని పిల్లలందరికి ఎంఆర్ టీకా వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి నాగమణి, ఆరోగ్య పర్యవేక్షకులు సంతోష్, పావని, హెల్త్ అసిస్టెంట్లు కమలాకర్, ప్రవీణ్, ఏఎన్ఎంలు ఉమాదేవి, ప్రమీల, వనిత, లక్ష్మి, తులసి, విజయలక్ష్మి, పద్మ, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సార్వత్రిక పరీక్ష లక్ష్యం సాధించాలి

తాండూరు, న్యూస్‌టుడే: ఈనెల 20న నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక పరీక్షకు లక్ష్యం మేరకు అభ్యాసకులు హాజరయ్యేలా చూడాలని జిల్లా వయోజన విద్య అధికారి పురుషోత్తం నాయక్ సూచించారు. సార్వత్రిక పరీక్షపై శనివారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. అమ్మానాన్నకు చదువు, సాక్షర భారత్ కేంద్రాల్లో అక్షరాలు రాయడం నేర్చుకున్న వారితో పాటు ఉపాధి హామీ, ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో చదువు నేర్చుకున్న వారు, గతంలో మధ్యలో చదువు మానేసిన వారు అందరూ సార్వత్రిక పరీక్ష రాయవచ్చని పేర్కొన్నారు. ఈనెల 20న అన్ని పంచాయతీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు వీలున్న సమయంలో వచ్చి పరీక్ష రాయవచ్చని తెలిపారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు గ్రేడ్ల వారీగా ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని, అంతే కాకుండా ఈపరీక్షలో ఉత్తీర్ణులైన వారు పై చదువులకు కూడా అర్హత పొందుతారని ఆయన తెలిపారు. తాండూరు మండలంలోని సాక్షరభారత్ సమన్వయకర్తలకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పరీక్ష నిర్వహణలో అజాగ్రత్త, లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మినారాయణ, సాక్షరభారత్ మండల సమన్వయకర్త తిరుపతి, గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.



సమన్వయకర్తలకు సామగ్రి అందజేస్తున్న అధికారులు

ఉద్యోగుల శిక్షణకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ-లెర్నింగ్ శిక్షణను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలతో నడుచుకోవాల్సిన తీరు, సమాచార నైపుణ్యాల ప్రాధాన్యం..వంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు జిల్లా పాలనాధికారి ఆధ్వర్యంలో ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లా ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, ఈ-డివిజన్ మేనేజర్, రీసోర్స్‌పర్సన్ ముగ్గురు హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొంది వచ్చారు. నేషనల్ ట్రైనింగ్ పాలసీ కింద ఉద్యోగులకు శిక్షణ ఇప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర, అసోం, తమిళనాడు, పశ్చిమబంగ, హరియాణా, తెలంగాణ ఆరు రాష్ట్రాలను ఎంపిక చేసింది.

15 అంశాలపై శిక్షణ..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాలకు అనుగుణంగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా వ్యూహ రచన చేసుకోవడం, సమయ యాజమాన్యం, వ్యక్తిగత విలువలు, నాయకత్వ లక్షణాలు, ఒత్తిడిని నియంత్రించడం, సమస్యలకు పరిష్కారం, జిల్లా స్థాయి అధికారులు అనుసరించాల్సిన వ్యూహం, అధికారి ఏర్పాటు చేసుకున్న బృందాన్ని ఎలా ఉత్తేజ పరచాలి, ఇతరులకు ప్రేరణగా నిలవడం, శాఖకు సంబంధించిన లావాదేవీల నిర్వహణ, వృత్తి సామర్థ్యం పెంచుకోవడంతో పాటు మారుతున్న కాలానికగుణంగా సాంకేతికను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొని ముందుకు సాగేలా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించేలా మూడు రోజులు శిక్షణ ఇస్తారు. శిక్షణలో పాల్గొనే ప్రతీ ఉద్యోగికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ కేటాయిస్తారు. కమిట్(కాంప్రహెన్సివ్ ఆన్‌లైన్ మోడిఫైడ్ మాడ్యూల్స్ ఫర్ ఇన్‌డక్షన్ ట్రైనింగ్)లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారితో ఎలా ప్రవర్తించాలి, సుపరిపాలన, నైపుణ్యాల పెంపు, మరొకరికి స్ఫూర్తిగా నిలవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విధి విధానాలు, అమలులో చేపట్టాల్సిన అంశాలపై మాస్టర్ శిక్షకులు వివరిస్తారు. ఇందులో 28 గంటల శిక్షణ ఉంటుంది. 8 గంటలు మాస్టర్ శిక్షకులతో ముఖాముఖి, అవగాహన కల్పించడం, మిగిలిన 20 గంటలు నిర్దేశించిన 15 అంశాల మాడ్యూల్స్‌పై హెచ్‌టీటీపీ://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డీఓపీటీఐఆర్‌సి.ఐఎన్ అంతర్జాలంలో ఈ-లెర్నింగ్ శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణను ఉద్యోగులు 60 రోజుల్లో పూర్తి చేయాలి.

జిల్లాలో 300 మందికి శిక్షణ..

జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పాఠశాలల హెచ్ఎంలు.. ఇలా జిల్లా అధికారులు, ద్వితీయశ్రేణి అధికారులు, ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ కోసం 50 మంది జిల్లా అధికారులు, 50 ద్వితీయ శ్రేణి మరో 200 మంది పాఠశాలల హెచ్ఎంలు మొత్తం 300 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. రోజుకు వంద మంది వంతున మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుంది. వాస్తవానికి ఇప్పటికే శిక్షణ మొదలు కావాలి. కానీ శిక్షణకు అవసరమైన 50 సంగణకాలు, అంతర్జాల వసతి ఉన్న సంస్థల కోసం అధికారులు అన్వేషిస్తున్నారు. చివరకు కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఈ వసతి దొరకడంతో అక్కడే శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయానికి వచ్చారు. ఈ నెల చివరి వరకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. శిక్షణతో సాంకేతికను వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ఒత్తిడిని జయించి. నైపుణ్యాలను పెంచుకొని ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం, సుపరిపాలనకు అవకాశం కలుగుతుందన్నది ప్రభుత్వ ఆలోచన.

ఉద్యోగులకు మేలు

- కృష్ణయ్య, సీపీఓ, ముఖ్యశిక్షకుడు



ఈ-లెర్నింగ్ శిక్షణ ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జిల్లాలో శిక్షణ కోసం 300 మంది ఉద్యోగులను ఎంపిక చేశాం. మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుంది. ఈ నెల చివర కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ పాఠశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. శిక్షణ ఉద్యోగుల వ్యక్తిగత వికాసానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, నైపుణ్యాలు పెంచుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుంది.

ఉల్లం'ఘనులు'..!

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్నాయి. ఈ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి పీజీహెచ్ఎంలు మొదలుకొని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయ పోస్టులు 2645 మంజూరై ఉండగా 1959 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. మిగితా 695 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి స్థానాలలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులను నియమించారు. వీరితోపాటు వసతి గృహ సంక్షేమాధికారులు మొత్తం 60 పోస్టులుండగా 35 మంది పనిచేస్తుండగా 25 పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇన్చార్జులతో నెట్టుకొస్తున్నారు.

★ కుమురం భీం జిల్లా కెరమెరి మండలంలోని ఓ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునికి అధికారులు అదే పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలను అప్పగించారు. తనకు కట్టబెట్టిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాల్సిన ఆ ఉపాధ్యాయుడు విద్యాబోధనను విస్మరించాడు. విధులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా అక్రమాలకు ఒడిగట్టాడు. పాఠశాలకు సరఫరా చేసిన సన్న బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా తరలించాడు. ఈ విషయాన్ని పసిగట్టిన స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన అధికారులు అక్రమాలకుపాల్పడిన ఇన్చార్జి హెచ్ఎంపై చర్యలు తీసుకోవల్సిందిపోయి అతనికి జైనూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు.

★ బెజ్జూర్ మండలంలోని ఓ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునికి ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలకు డిప్యూటేషన్ ఇవ్వడంతోపాటే ఆయనకు ఇన్చార్జి వార్డెన్‌గా నియమించారు. ఈ అక్రమ డిప్యూటేషన్లు ఐటీడీఏ అధీనంలో పనిచేస్తున్న జిల్లా గిరిజన సంక్షేమశాఖల అధికారుల అవినీతికి అద్దం పడుతున్నాయి. ఇవి ఉదాహరణలు మాత్రమే! నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి ఎన్నో డిప్యూటేషన్లు యథేచ్ఛగా కొనసాగుతన్నాయి.

అసలు విషయానికొస్తే..

ప్రతి సంవత్సరం కౌన్సెలింగ్ నిర్వహించి నిబంధనల ప్రకారం దీర్ఘ కాలంగా ఒకచోట పనిచేస్తున్న వారిని, ఉద్యోగులైన భార్యభర్తలు కేసులను పరిగణలోకి తీసుకోవడం, ఆరోగ్య సమస్యలు ఇతర ప్రత్యేకమైన పాయింట్లను పరిశీలనలోకి తీసుకొని ఉపాధ్యాయులకు బదిలీలు చేయాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఉపాధ్యాయులకు బదిలీల ప్రక్రియను చేపట్టలేదు. దీనిని ఆసరాగా చేసుకున్న గిరిజన సంక్షేమశాఖకు చెందిన కొందరు ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్ల దారిపట్టారు. ఇలా చేస్తుండడంతో వారు కోరుకున్నచోట పోస్టింగ్ రావడంతోపాటు మరోవైపు అధికారులకు కాసులు కురిపిస్తున్నాయని ఆరోపణలు వినబడుతన్నాయి. మరికొందరు తమ పలుకుబడిని ఉపయోగిస్తూ నేతలను ఆశ్రయించి వారితో పైరవీలు చేయించుకోవడం, అధికారులపై ఒత్తిడిని పెంచి తమకు అనుకూలమైన చోటకు డిప్యూటేషన్లపై పోస్టింగ్‌లు పొందుతుండడంతో నిజాయితీగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోంది. జిల్లా పాలనాధికారి, ఐటీడీఏ పీఓ వంటి ఉన్నతాధికారుల సమ్మతం లేకుండానే జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు కొన్ని డిప్యూటేషన్లు కట్టబెట్టి సొమ్ము చేసుకుంటున్నారని గిరిజన



Office of the Commissioner of Tribal Welfare

CIRCULAR

గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ జారీచేసిన ఉత్తర్వులు ఇవి

నాయకులు ఆరోపిస్తున్నారు. అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని పలుమార్లు కొన్ని ఉపాధ్యాయ సంఘాలవారు ఉద్యమాలు చేశారు. అధికారుల తీరుకు నిరసనగా ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. పోరాటాలను చూసి డిప్యూటేషన్లను రద్దు చేస్తామని జిల్లా గిరిజన సంక్షేమశాఖల అధికారులు హడావుడి చేస్తారని ఆ తరువాత తమకేమి తెలియనట్లు వ్యవహారిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

బోధన వద్దు..

ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పేద గిరిజన పిల్లలకు బోధించడంపై కొందరు ఉపాధ్యాయులకు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. కానీ వారికి ఇన్చార్జి వార్డెన్లు, విద్యార్థి యాజమాన్య వసతి గృహాల నిర్వహణ బాధ్యతలు పొందేందుకు ప్రయత్నాలు చేస్తూ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని, దానిపైనే వారు ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

మచ్చుకు కొన్ని డిప్యూటేషన్లు ..

ఐటీడీఏ ఆధీనంలోని నాలుగు జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖ ఆధీనంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో ఎస్జీటీ నుంచి మొదలుకొని పీజీ హెచ్ఎంల వరకు యథేచ్ఛగా డిప్యూటేషన్లపై కొనసాగుతున్నారు. అవినీతి, ఆరోపణలు వస్తున్నా అధికారులు 'మామూళ్లు'గా తీసుకుంటూ కొనసాగిస్తురని విమర్శలొస్తున్నాయి. అక్రమ డిప్యూటేషన్లలో మచ్చుకు కొన్ని.. ★ మంచిర్యాల జిల్లాలోని భీమారం గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీకి నెన్నెల మండలంలోని పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు.

★ నెన్నెల మండలంలోని స్కూల్ అసిస్టెంట్ కాసీపేట మండలంలోని పాఠశాలలో డిప్యూటేషన్‌పై విధులు విధులు నిర్వహిస్తున్నారు.

★ వాంకిడి మండలంలోని స్కూల్ అసిస్టెంట్‌కు బెల్లంపల్లి పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు.

★ ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చిన వసతిగృహ సంక్షేమాధికారిని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వసతి గృహంలోకి డిప్యూటేషన్ ఇచ్చారు.

★ నార్నూరు, ఇంద్రవెల్లి మండలాల నుంచి ఉట్నూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహ సంక్షేమాధికారులుగా డిప్యూటేషన్లపై బాధ్యతలు అప్పగించారు.

పీజీ హెచ్ఎంలకూ డిప్యూటేషన్లు..

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సక్రమంగా నడిపిస్తూ గిరిజన పిల్లలకు మెరుగైన విద్యను అందించే బాధ్యత పీజీ హెచ్ఎంలపై ఉంది. కానీ అటువంటి బృహత్తరమైన బాధ్యతలను నిర్వహించే ప్రధానోపాధ్యాయులకు సైతం గిరిజన సంక్షేమశాఖలలో డిప్యూటేషన్లు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. డిప్యూటేషన్లు పొందడమే కాకుండా కొందరు పీజీహెచ్ఎంలు అధికార పార్టీకి చెందిన కొందరు నేతలను కలిసి ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షించే అధికారుల బాధ్యతలను తమకు అప్పగించాలని ఐటీడీఏ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఒకచోట ఇన్చార్జి అధికారిగా బాధ్యతలు అప్పగించినా సంతృప్తి చెందకుండా ఆదాయాన్ని బేరీజు వేసుకుంటూ మరోచోటు కోసం ముమ్మరంగా పైరవీలు చేస్తూ గిరిజన విద్యావిధానానికే తూట్లు పొడుస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. పీజీ హెచ్ఎంలకు వేరేచోటుకు డిప్యూటేషన్లపై నియమించడంతో వారి స్థానాలలో అందుబాటులోఉన్నవారిని ఇన్చార్జి హెచ్ఎంలుగా నియమిస్తూ వారితో పనిచేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఆశ్రమాలలో పూర్తిస్థాయిలో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ కొరవడి గిరిజన విద్య గాడితప్పుతోంది.

అక్రమ డిప్యూటేషన్ల కొనసాగించడంలో ఆంతర్యమేమిటి?

- తుడుందెబ్బ రాష్ట నాయకుడు



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐటీడీఏ జిల్లా గిరిజన సంక్షేమశాఖలలో అక్రమంగా డిప్యూటేషన్లు కొనసాగిచడంలో ఆంతర్యమేమిటని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ)రాష్ట్ర నాయకుడు కుడ్మెత తిరుపతి ప్రశ్నించారు. పాఠశాలలో విద్యాబోధనను పర్యవేక్షించే పీజీహెచ్ఎంలకు ఇన్చార్జి అధికారులుగా వివిధ బాధ్యతలను అప్పగిస్తూ గిరిజన విద్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. డిప్యూటేషన్లు, వార్డెన్ల నియామకాల వ్యవహారాలలో భారీమొత్తంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. విజిలెన్స్, ఏసీబీ అధికారులు దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం

- ఐటీడీఏ ఇన్చార్జి పీఓ ఆర్వీ కర్ణన్



ఐటీడీఏ జిల్లా గిరిజన సంక్షేమశాఖలలో అక్రమంగా కొనసాగుతున్న డిప్యూటేషన్లు, అవినీతి, అక్రమాలపై 'న్యూస్‌టుడే' ఇన్చార్జి పీఓ ఆర్వీ కర్ణన్‌ను వివరణ కోరగా ఆయన స్పందించారు. అవినీతి, అక్రమాలను ఉపేక్షించనన్నారు. డిప్యూటేషన్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని పాఠశాలలో అవసరమని గుర్తించి గతేడాది కొందరికి మాత్రం డిప్యూటేషన్లు ఇచ్చామని వాటిపైన కూడా దృష్టిసారిచడంతోపాటు విద్య బోధనను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



'స్వచ్ఛ'మైన పాఠాలు.. పురస్కార హారాలు



- పెరుగుతున్న హాజరు శాతం
- ప్రగతిపథంలో సాంఘిక సంక్షేమ, బండల్‌నాగపూర్ పాఠశాలలు
- సెప్టెంబరు 1న దిల్లీలో 'స్వచ్ఛ్ విద్యాలయ పురస్కార్'

★ బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల

బెల్లంపల్లి పట్టణం, తాంసి, న్యూస్‌టుడే

మార్పును స్వాగతిద్దాం.. బడిబాటలో అందరిని పయనించేలా చేద్దామని త్రికరణశుద్ధిగా ఆ ఉపాధ్యాయులు సంకల్పించారు. ఊరు, వాడా వీరితో చేయి కలిపారు. హాజరు శాతం పెంచారు. అంతటితో ఆగలేదు బడి ఆవరణను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలనుకున్నారు.. హరితహారం కార్యక్రమాలను అందిపుచ్చుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 'సై' అంటూ ముందడుగు వేశారు. బడి ఆవరణమంతా పచ్చందం పరిచారు. ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ పిలుపు వీరిలో చైతన్యం నింపింది. అందరూ ఆ దిశగా అడుగులు వేశారు. ఇప్పుడు అందరికీ ఆదర్శంగా నిలిచారు. పాఠశాలలను సందర్శించిన కేంద్రబృందం పరిశుభ్రత చూసి ముగ్ధులయ్యారు. ఇప్పుడు రాష్ట్ర, కేంద్ర పురస్కారాల మీద పురస్కారాలు ఈ బళ్లను వరిస్తున్నాయి. సెప్టెంబరు 1ని దిల్లీలోని కేంద్రీయ విశ్వ విద్యాలయం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆడిటోరియంలో కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ నుంచి బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, తాంసి మండలం బండల్‌నాగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు 'స్వచ్ఛ్ విద్యాలయ పురస్కార్'ను స్వీకరిస్తున్న సందర్భంగా న్యూస్‌టుడే ప్రత్యేక కథనం..

బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల జాతీయస్థాయిలో స్వచ్ఛవిద్యాలయంగా ఎంపికైంది. పాఠశాలను సందర్శించిన కేంద్రబృందం పరిశుభ్రత చూసి ముగ్ధులయ్యారు. ఆగస్టు 15న ఇక్కడి ప్రిన్సిపల్ ఐనాల సైదులు పాఠశాల తరపున హరితమిత్ర అవార్డును కూడ అందుకున్నారు. జిల్లా పాలనాధికారి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ నెల 17న దేశవ్యాప్తంగా 172 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా కేంద్రం ప్రకటించగా 14 తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక య్యాయి. ఇందులో బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కూడ ఉంది. సెప్టెంబర్ 1న దిల్లీలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ప్రశంసాపత్రంతో పాటు రూ. 50వేల నగదు బహుమతిని అందజేస్తారు.



వరుసలో నిల్చొని డెట్టాల్‌తో చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు

బెల్లంపల్లి పాఠశాలలో శుభ్రత విషయంలో..

బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో శుభ్రతను పాటించంలో ఇక్కడి విద్యార్థులు ముందుంటున్నారు. ఈ పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్‌ను నిర్వహిస్తున్నారు. మొత్తం పాఠశాలను నాలుగు హౌస్‌లుగా విభజించారు. వాటికి మెర్కురీ, వీనస్, మార్స్, జూపిటర్ (ఎంవీఎంజే)గా పేర్లు పెట్టారు. మొత్తం పాఠశాలకు కెప్టెన్, వైస్ కెప్టెన్‌తో పాటు ప్రతి హౌస్‌కు ఇద్దరేసి చొప్పున ఏనిమిది మంది క్యూరేటర్స్‌ను నియమించారు. శనివారం ప్రత్యేక కార్యక్రమాలను చేపడతారు. క్యూరేటర్స్ పాఠశాల, వసతిగృహం గదులను నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. వీరు తోటి విద్యార్థులతో చదువుకుంటునే విధులను నిర్వహిస్తుంటారు. ఇంత పకడ్బందీగా విద్యార్థులు స్వచ్ఛత పాటిస్తున్నారు. దీంతో పాఠశాల ఎంతో శుభ్రంగా కనిపిస్తుంది. ఈ పాఠశాలలో విద్యార్థులు భోజనం తినేముందు డేట్టాల్‌తో తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకుంటారు. ప్రతి తరగతి గదిలోను చెత్తడబ్బాను ఏర్పాటు చేశారు. చెత్త ఎక్కడైనా విద్యార్థి వేస్తే వెంటనే ఆ సమాచారం సంబంధిత క్యూరేటర్‌కు వెళుతుంది. క్షణాల్లో చెత్త కాగితాలను అక్కడి నుంచి తరలిస్తారు.

ఎంతో సంతోషంగా ఉంది



- యోగేశ్, విద్యార్థి

శుభ్రత విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటున్నాం. పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వచ్ఛత బృందాలు ప్రణాళిక ప్రకారం పనిచేస్తాయి. తాము చదువుకుంటునే స్వచ్ఛత విషయంలో శ్రద్ధ వహిస్తున్నాం. తరగతి గదులు శుభ్రంగా ఉండేందుకు విద్యార్థులమంతా కలిసి ప్రణాళిక సిద్ధం చేసుకుంటాం. ఆ ప్రణాళిక ప్రకారమే శుభ్రత కార్యక్రమాలు కొనసాగుతాయి. జాతీయ స్థాయిలో తమ పాఠశాల స్వచ్ఛవిద్యాలయంగా ఎంపికకావడం ఎంతో సంతోషంగా ఉంది.

శుభ్రత విషయంలో ఎన్నో జాగ్రత్తలు



- ఆర్.పవన్‌కుమార్, విద్యార్థి

తాము చదువుతున్న పాఠశాల జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయంగా ఎంపిక కావడం ఆనందంగా ఉంది. ప్రతి విద్యార్థి శుభ్రత విషయంలో కనీస జాగ్రత్తలు పాటిస్తుంటారు. భోజన సమయంలో తప్పనిసరిగా డేటాల్‌తో చేతులు శుభ్రపరుచుకుంటాం. పాఠశాల ఆవరణ అంతా ఆహ్లాదకరంగా ఉండే విధంగా మొక్కలను విరివిగా నాటుతున్నాం. పుట్టినరోజుల సందర్భంగా మొక్కలను నాటి నీళ్లు పోసి రక్షిస్తున్నాం. వ్యక్తిగత శుభ్రత విషయంలో ప్రతి విద్యార్థికి అవగాహన కార్యక్రమాలు తరుచు ఏర్పాటు చేస్తున్నారు.

జాతీయస్థాయి పురస్కారం మరిచిపోలేనిది



- ఐనాల సైదులు, ప్రిన్సిపల్

జాతీయస్థాయిలో స్వచ్ఛవిద్యాలయం పురస్కారం సాధించడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది. ప్రతి పాఠశాలకు భిన్నంగా ఇక్కడ వ్యక్తిగత శుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకుంటాం. పాఠశాల శుభ్రంగా ఉండేలా విభజింపబడిన విద్యార్థుల బృందాలు నిత్యం పర్యవేక్షణ చేస్తుంటాయి. పాఠశాలలో అందరి సహకారంతో రెండు వేల మొక్కలు కూడ నాటాం. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి విద్యార్థికి అప్పగించాం.



రంగుల హరివిల్లు.. చదువుల పొదరిల్లు

★ బండల్ నాగపూర్ పాఠశాల.!

తాంసి మండలం బండల్‌నాగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గోడలే పాఠలు బోధిస్తున్నాయి. ప్రతి తరగతి గది, ఆవరణ, తలుపులు సైతం ఓ విజ్ఞానగనిలా దర్శనమిస్తున్నాయి. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. కృత్యాల ద్వారా అర్థమయ్యేలా బోధన చేస్తున్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు కలిసి తలకొంత మొత్తం పోగు చేసి రూ. 50 వేలతో విద్యార్థులకు అర్థమయ్యేలా విజ్ఞాన, భౌగోళిక, శాస్త్రీయ, చారిత్రక అంశాలతో పాటు దేశ భక్తి, జాతీయ నాయకులకు సంబందించిన బొమ్మలను జీవకళ ఉట్టిపడేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం విద్యాబోధన, ఇతర వసతులు కల్పించడంతో గత మూడెళ్ల క్రితం 30 వరకు ఉన్న విద్యార్థులు 102కు చేరుకున్నారు. ఏటా వేసవిలో మీ పిల్లల చదువులకు మేము గ్యారెంటీ అంటూ ఉపాధ్యాయులు గ్రామంలో ప్రచారం చేస్తుండడంతో చాల మంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చదివే తమ పిల్లలను బండల్‌నాగపూర్ పాఠశాలలో చేర్పించారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులలాగా ప్రతి విద్యార్థికి యూనిఫాం, టై, బెల్టు, గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉంటుంది. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు ఇతర పుస్తకాలు చదివేలా చేశారు. నిత్యం ప్రార్థనా సమయంలో ఆ రోజు వార్త పత్రికల్లో వచ్చిన ప్రధాన అంశాలను విద్యార్థులకు చదివి వినిపించడం కార్యక్రమంగా పెట్టుకున్నారు. నిజాయతీ పెట్టె, పోస్టుబాక్స్, చెత్త బుట్టలను ఏర్పాటు చేసి, వాటి విలువ గురించి వివరిస్తున్నారు.

పూల సినా పచ్చని చెట్లు, పూల మొక్కలతో విద్యార్థులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. గత మూడేళ్ల నుంచి విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు.

ఆవరణమంతా పచ్చందం..

ఆవరణమంతా పచ్చదనం.. ఎక్కడా చెత్తకాగితం కనిపించదు. రాష్ట్రస్థాయి స్వచ్ఛత కమిటీ సభ్యులు వచ్చి ఆ పాఠశాలలను స్వచ్ఛవిద్యాలయంగా ఎంపిక చేశారు. గతేడాది ఉమ్మడి జిల్లాలో ఐదు సాంఘిక సంక్షేమ పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా గుర్తింపును పొందాం. ఇటీవల స్వచ్ఛత కమిటీ సభ్యులు బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలకు, బండల్‌నాగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వచ్చి పాఠశాలంతా కలియతిరిగారు. జాతీయ స్థాయి స్వచ్ఛవిద్యాలయానికి కూడ ప్రతిపాదనలు పంపించగా జాతీయస్థాయిలో స్వచ్ఛ్ విద్యాలయ పురస్కార్‌లకు ఎంపికచేశారు.

పరిగణనలోకి తీసుకున్న అంశాలివే..

స్వచ్ఛవిద్యాలయం ఎంపిక కోసం కేంద్ర బృందం, యునిసెఫ్ బృందం పరిశీలించిన అంశాలివే..

● తాగునీరు ● మూత్రశాలలు ● మరుగుదొడ్లు ● చేతుల శుభ్రత ● వంటగది నిర్వహణ ● తరగతి గదులు ● పిల్లల ప్రవర్తన ● ప్రకృతిలో విద్యార్థుల పాత్ర ● విద్యాప్రమాణాలు ● స్టూడెంట్ కౌన్సిల్స్ పనితీరు

ఆహ్లాదకర పరిసరాలు ..

బండల్‌నాగపూర్ పాఠశాల ఆవరణ నందన వనంలా కనిపిస్తుంది. ఎటుచూ

పరిసరాల పరిశుభ్రత..

బండల్‌నాగపూర్ పాఠశాలలో చదివే విద్యార్థులు విధిగా పరిశుభ్రతను పాటించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు నిబంధనల ప్రకారం విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల ఆవరణ, తరగతి గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుంటున్నారు. పాఠశాల నిధులతో శుద్ధమైన మంచినీటి కోసం శుద్ధజల యంత్రాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగు నీటి వనరుల శుభ్రత, మధ్యాహ్న భోజనం పరిశీలనకు సంబందించి బాలలమంత్రి మండలిని ఏర్పాటు చేశారు. విద్యార్థుల తరపున బాల సంఘం సభ్యులు పై వాటిని పరిశీలిస్తుంటారు. చదువుతో పాటు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టడం వల్ల మండల, జిల్లా స్థాయిలో ఆ తరవాత రాష్ట్ర స్థాయిలోనూ బండల్‌నాగపూర్ పాఠశాల స్వచ్ఛ విద్యాలయ్ పురస్కారానికి ఎంపికైంది. ఇటీవల కేంద్ర బృందం కూడా బండల్‌నాగపూర్ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులు అమలు చేస్తున్న కార్యక్రమాలు, బోధన తీరు, పరిసరాలను పరిశీలించి వెళ్లారు.

భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇదే స్ఫూర్తిని నింపుతాం



- కె లింగయ్య, జిల్లా విద్యాధికారి

జిల్లా నుంచి తాంసి మండలం బండల్‌నాగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ్ జాతీయ పురస్కారం లభించడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తాం. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ, గ్రామస్థులతో కలిసి విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తేనే సాధ్యమవుతుంది.

అందరి సహకారంతోనే



- శరత్‌యాదవ్, ప్రధానోపాధ్యాయులు, బండల్‌నాగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల

ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది. అందరి సహకారంతోనే పాఠశాలకు జాతీయస్థాయి గుర్తింపు వచ్చింది. గత నాలుగేళ్లుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాం. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించి, తరగతి గది, ఆవరణ, మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు మంచి బోధనతో పాటు శుద్ధజలం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం.



ప్రస్తుతం అద్దెభవనంలో కొనసాగుతున్న ఆర్టీఏ కార్యాలయం

చోదక.. 'పరీక్ష' కష్టాలు తీరునిక..!

- రవాణాశాఖ కార్యాలయానికి ఐదెకరాల స్థలం కేటాయింపు
- చించోలి (బి) సమీపంలో నూతన కార్యాలయం ప్రారంభం
- అభివృద్ధి కోసం రూ. 6 కోట్లతో ప్రతిపాదనలు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

నిన్నటివరకు అద్దెభవనంలో అవస్థల నడుమ కొనసాగిన రవాణాశాఖ కార్యాలయం ఇప్పుడు సొంతభవనంలోకి మారిపోయింది. ఇదివరకు కేవలం పరీక్ష ఆధారంగానే చోదక అనుమతులు జారీచేయాల్సిన పరిస్థితి ఉండేది. అంటే సదరు పరీక్ష రాసిన అభ్యర్థి వాహనం ఎలా నడుపుతాడో పరీక్షించడానికి అవకాశం ఉండేది కాదు. చోదక పరీక్షలకు కావాల్సినంత స్థలం అందుబాటులో లేకపోవడంతోనే ఈ పరిస్థితి. వీటికి చెల్లుచీటి పలుకుతూ కొత్తగా విశాలమైన స్థలంలో కార్యాలయం ఏర్పడనుంది. దీనివల్ల జిల్లావాసులకు ఇక చోదక అనుమతి పరీక్షలు సులభతరం కానున్నాయి. అన్నిరకాలుగా పరీక్షలు జరిపిన అనంతరం చోదక అనుమతి జారీచేసేందుకు వీలు ఏర్పడింది.

గతంలో ఉన్న ప్రాంతీయ రవాణశాఖ కార్యాలయం నూతన జిల్లా ఆవిర్భావం అనంతరం జిల్లా కార్యాలయంగా మారింది. ప్రస్తుతం ఈ జిల్లా రవాణశాఖ కార్యాలయం స్థానిక బైల్‌బజార్ సమీపంలోని ఓ అద్దెభవనంలో కొనసాగుతోంది. జాతీయరహదారి పక్కనే ఉన్నప్పటికీ ఇరుకైన భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో వాహన చోదన పరీక్షలకు అవకాశం లేకుండాపోయింది. చోదక అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నవారికి గతంలో కొద్దిరోజులు స్థానిక ఎన్టీఆర్ మినీస్టేడియంలో వాహన పరీక్షలు నిర్వహించినప్పటికీ అది సత్ఫలితాలివ్వలేకపోయింది. కార్యాలయానికి, పరీక్షలు నిర్వహించేచోటు దూరం కావటంతో ప్రజలతో పాటు సంబంధిత అధికారులు సైతం ఇబ్బందులు పడాల్సివచ్చింది. అయితే రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో కార్యాలయానికి నూతనభవనం కోసం ఇక్కడి అధికారులు చేపట్టిన ప్రయత్నాలు సత్ఫలితాలిచ్చాయి. సారంగాపూర్ మండలం చించోలి (బి) ఎక్స్‌రోడ్ సమీపంలో సర్వే పూర్తిచేసి సుమారు ఐదెకరాల స్థలం గుర్తించారు. ప్రభుత్వం నుంచి పాలనాపరమైన అనుమతులు కూడా వచ్చేశాయి. దీంతో ఇక్కడున్న కార్యాలయాన్ని అక్కడకు తరలించడానికి చర్యలు చేపట్టారు. పైగా 44వ జాతీయరహదారి పక్కనే ఉండటంతో రాకపోకలకు సైతం ఇబ్బందుల్లేకుండాపోతుంది.

ఇబ్బందులు దూరం..

చోదక అనుమతితో పాటు వాహనాల రిజిస్ట్రేషన్ ఇతర అవసరాల కోసం వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఇరుకైన పాతభవనంలో ఇబ్బందులు ఏర్పడేవి. ఇప్పుడు సువిశాలమైన ప్రదేశానికి కార్యాలయాన్ని తరలిస్తుండటంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు దూరం కానున్నాయి. ప్రస్తుతానికి తాత్కాలికంగా కార్యాలయ భవనం సిద్ధంచేశారు. రూ. 6 కోట్ల నిధులతో భవనాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అన్నిహంగులతో కూడిన భవనంతో పాటు ఎస్, 8 ఆకారాల్లో ప్రత్యేక ట్రాక్ నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశముంది. చోదనను నేర్చుకునే వారికి సైతం అనువుగా మారుతుంది. కార్యాలయ పనివేళల్లో మినహాయించి ఇతర సమయాల్లో చోదనను అభ్యసించవచ్చు. ఎల్‌ఎల్ (లర్నింగ్ లైసెన్స్) పొందడానికి 48 మందికి మాత్రమే అవకాశముంది. అవసరమైతే 96కు పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

అందరికీ ఉపయోగం - అజయ్‌కుమార్‌రెడ్డి, ఎంవీఐ

సారంగాపూర్ మండలం చించోలి (బి) ఎక్స్‌రోడ్ సమీపంలో నూతన ఆర్టీఏ కార్యాలయ ఏర్పాటుకు ఐదెకరాల స్థలం కేటాయించారు. ప్రభుత్వం నుంచి అనుమతి సైతం లభించింది. ఇప్పటికే తాత్కాలిక కార్యాలయాన్ని సిద్ధం చేశాం. నూతనభవనం పూర్తయ్యేవరకు ఇక్కడే కార్యాలయ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన సేవలందిస్తాం. విశాలమైన ఖాళీస్థల ఉండటం వల్ల చోదన పరీక్షలతో పాటు చోదన అభ్యాసకులకు సైతం ప్రయోజనకరంగా ఉంటుంది. రూ. 6 కోట్లతో భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరుకాగానే పనులు మొదలవుతాయి.



తాత్కాలికంగా సిద్ధంచేసిన నూతన కార్యాలయం



వృక్షాలతో కళకళలాడుతున్న ఉట్నూరులోని కుమురం భీం ప్రాంగణం



ఆర్డీఓ కార్యాలయంలో పచ్చదనం

పచ్చందం.. ఏజెన్సీ కేంద్రం!

ఉట్నూరు, న్యూస్‌టుడే

'చెట్లు మాట్లాడవు కానీ పలకరిస్తాయి..
చల్లని గాలితో చిక్కని నీడతో..
అలరిస్తాయి..సేదతీరుస్తాయి
నిరంతరం నిలబడి సహనాన్ని ప్రదర్శిస్తాయి'..

కవి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. పచ్చదనంతో మెరుస్తూ మనకు తెలియకుండానే ఎక్కడలేని ఉత్సాహాన్ని ప్రోది చేస్తోంది. నింగికి నేలకు వారధిగా పనిచేస్తూ చినుకులు రాల్చే ప్రత్యేకత మొక్కలదే. ప్రగతికి మెట్టుకు అందమైన, ఆహ్లాదమైన, ఆరోగ్యప్రదమైన జీవనానికి ఊతమిచ్చేవి చెట్లే. అందుకే 'వృక్షో రక్షతి రక్షితః' అన్నారు పెద్దలు. ఉట్నూరు వాసులు తమ ఇంటి పరిసరాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలను నాటి సంరక్షించారు. అవి వృక్షాలుగా ఎదిగి పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయి. పచ్చతోరణంలా కనువిందు చేస్తున్న ఏజెన్సీ క్షేత్రంపై 'న్యూస్‌టుడే' కథనం.

కార్యాలయాలకు పచ్చటిహారం..


డివిజన్ కేంద్రమైన ఉట్నూరులో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ), రెవెన్యూ డివిజన్ కార్యాలయం(ఆర్డీఓ), ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ), పట్టుపరిశ్రమశాఖ, కొమురం భీం ప్రాంగణం తదితర కార్యాలయాల ఆవరణలో విశాలమైన స్థలాలను కేటాయించి కొన్నేళ్ల క్రితం నాటిన రకరకాల మొక్కలు నేడు వృక్షాలుగా పెరిగి పచ్చదనంతో ఆకట్టుకుంటున్నాయి. సుబాబుల్, కానుగ, వేప, నేరేడు, వెదురు, జామ, మునగ, నల్లతుమ్మ, దానిమ్మ, సీతాఫలం, ఉసిరితోపాటు వివిధ జాతికి చెందిన పూలు, పండ్లు, నీడనిచ్చే ఆయా జాతి మొక్కలను పెంచడంతో కార్యాలయాలకు హరితశోభ సంతరించుకుంది.

- నాడు నాటిన మొక్కలు నేడు వనాలు..
- ఉట్నూరులో ఆకట్టుకుంటున్న పచ్చతోరణాల తోట

పచ్చని ఊరూ..

ఉట్నూరు మండలంలోని కుగ్రామం సాలాయిగూడ. కొలాం గిరిజనులు నివసించే ఈ గ్రామంలో ప్రతి ఇంటా పచ్చదనం, పరిశుభ్రత దర్శనమిస్తోంది. ఇంటి ఆవరణలో పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పెంచారు. గ్రామం ప్రవేశ రహదారికిరువైపుల నీడనిచ్చే మొక్కలను పెంచడంతో అవి పెరిగి వృక్షాలుగా ఎదగడంతో అందంగా ఆకర్షనీయంగా దర్శనమిస్తున్నాయి. భక్తి, భావనతోపాటు మానసిక ప్రశాంతతకు నిలయంగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. 19987లో జిల్లా పర్యటనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ గ్రామ ప్రత్యేకతను తెలుసుకొని సాలాయిగూడను సందర్శి గ్రామస్థులను అభినందించారు. గ్రామంలో చిన్నా,పెద్ద తేడా లేకుండా ప్రతి ఒకరు ప్రతి సంవత్సరం మొక్కలను నాటడంతోపాటు నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందరి సహకారంతో గ్రామంలో మొక్కలను పెంచుతున్నామని గ్రామానికి చెందిన కొలాం గిరిజన మహిళలు అయ్యూబాయి, టేకం నాగుబాయి తెలిపారు. చెట్లను పెంచడంతో గ్రామంలో వ్యాధులు రావడం లేదని చెప్పారు.





మొక్కల పెంపకం అంటే ఆసక్తి

ఉట్నూరు ఆర్డీఓ విద్యాసాగర్, కవిత దంపతులకు మొక్కలు పెంచడంలో ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడ ఆర్డీఓగా గతంలో పనిచేసిన అధికారులు వారి హాయంలో ఎక్కడి ఆర్డీఓ కార్యాలయం, నివాస ప్రాంగణంలో రకరకాల మొక్కలను నాటించారు. వాటిని సంరక్షించేందుకు నావంతు కృషి చేస్తున్నాను. ప్రతి రోజు ఉదయం నేను మొక్కలను చూసి వాటికి నీరు పోయిస్తాను. ఆ తరువాతే ఇతర కార్యక్రమాలపై దృష్టిసారిస్తానని ఆర్డీఓ పేర్కొన్నారు. వృక్షాలతో పచ్చదనం, ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు.



సతీమణి కవితతోకలిసి తన ఇంటి ఆవరణలో మొక్కను నాటిస్తున్న ఉట్నూరు ఆర్డీఓ విద్యాసాగర్

హరితాశ్రమం..

ఉట్నూరు మండలంలోని ఎందా గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల పచ్చని చెట్లతో ఉద్యానవనాన్ని తలపిస్తోంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ సంక్షేమాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టికృషితో మొక్కలను పెంచారు. పాఠశాల ఆవరణ, పచ్చని చెట్లతో సుందరమయంగా కనువిందు చేస్తుంది.



హెచ్చెమ్మెస్ ఆర్కే-న్యూటెక్ పిట్ కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: హెచ్చెమ్మెస్ ఆర్కే-న్యూటెక్ పిట్ కమిటీని ఆ సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్ ప్రకటించారు. శనివారం ఆర్కే-న్యూటెక్ గని ఆవరణలో హెచ్చెమ్మెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్త పిట్ కమిటీని ఎన్నుకున్నారు. హెచ్చెమ్మెస్ ఆర్కే-న్యూటెక్ పిట్ కార్యదర్శిగా కె.అశోక్‌రెడ్డి, సహాయ పిట్ కార్యదర్శిగా బటారి శ్రీనివాస్, మైన్ బాధ్యుడిగా తిప్పని మల్లయ్య, సలహాదారుడిగా జె.బుచ్చయ్య, షిఫ్టు బాధ్యులుగా ఇందూర్, పైడయ్య, కుమారస్వామి, బుచ్చిలింగం, రాజనర్సు, అశోక్, కోశాధికారిగా ఎన్.లచ్చన్న ఎన్నికయ్యారు.

కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలి

తాండూరు, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ లాభాల్లో ఈసారి కార్మికులకు 30 శాతం ప్రకటించాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి పేరం శ్రీనివాస్ డిమాండు చేశారు. శనివారం తాండూరులో ఐఎన్టీయూసీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు లాభాల్లో 30 శాతం ప్రకటించి ఈసారి వేతనాల్లోనే జమ చేయాలన్నారు. ఉత్పత్తి లక్ష్యం మేరకు సాధించిన పుడు లాభాలు ఎలా తగ్గుతాయో కార్మికులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కాటం లక్ష్మణ్, పల్లాస్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.తిరుపతి

తెబోగకాసం నిర్లక్ష్యంతో ఎస్ఎల్‌పీ పదోన్నతుల్లో జాప్యం

రెబ్బెన, న్యూస్‌టుడే : బెల్లంపల్లి ఏరియా కార్మికులకు జనవరి 1 నుంచి రావాల్సిన ఎస్ఎల్‌పీ పదోన్నతులు గుర్తింపు సంఘం తెబోగకాసం నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతుందని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి ఆరోపించారు. శనివారం గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేజ్ బోర్డులో ఏఐటీయూసీ చేసిన పోరాటం ఫలితంగా ఆగస్టు నెలలో ఇవ్వాల్సి ఉండగా, సింగరేణి యాజమాన్యం ఆలస్యం చేస్తుందని, వెంటనే ఎస్ఎల్‌పీ పదోన్నతుల లేటర్లు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈపీ ఆపరేటర్లకు సీ-గ్రేడు, బీ- గ్రేడు పరీక్ష నిర్వహించి రెండు నెలలు గడుస్తున్నా, ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించలేదన్నారు. ఇప్పటికే జాప్యం జరిగిందని, వెంటనే ఆపరేటర్లకు పదోన్నతులు ఇవ్వకపోతే ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.జగ్గయ్య, పిట్ కార్యదర్శి జుపాక రాజేష్, సహాయ కార్యదర్శి దివాకర్, నాయకులు మారం శ్రీనివాస్, బొంగు వెంకటేష్, పీవీ రెడ్డి, పోషయ్య, ధర్మయ్య, కిరణ్ పాల్గొన్నారు.

ఒప్పంద కార్మికుల వేతనాల పెంపుపై హర్షం

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి కంపెనీలోని గనులు, విభాగాల్లో పనిచేస్తున్న అన్ని రకాల ఒప్పంద కార్మికులకు వేతనాలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కంపెనీలోని విభాగాలు, గనుల్లో పనిచేసే వివిధ క్యాటగిరిల ఒప్పంద కార్మికుల పరిస్థితిపై ఇటీవల జాతీయ కనీస వేతనాల కమిటి ఛైర్మన్ ఆవుల గోవర్ధన్ వచ్చి ప్రత్యక్షంగా అన్నీ గనులు, విభాగాల్లో పర్యటించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారన్నారు. దీంతోనే ఒప్పంద కార్మికుల వేతనాలను పెంచుతు కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ వేతనాలను పెంచడానికి కృషిచేసిన కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయ, కేంద్ర ఇంధన, విద్యుత్‌శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌కు భాజపా పట్టణ అధ్యక్షుడు డి.సోమశేఖర్, జిల్లాకార్యదర్శి డి.ప్రకాష్, స్వచ్ఛభారత్ జిల్లా ఛైర్మన్ కె.గోవర్ధన్ హర్షం వ్యక్తం చేశారు.

ఒప్పంద కార్మికుల వేతనాల పెంపుపై సీఐటీయూ హర్షం

ఆసిఫాబాద్ పట్టణం: సింగరేణి ఒప్పంద కార్మికుల వేతనాల పెంపుపై సీఐటీయూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ పేర్కొన్నారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ జేఏసీ చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగానే సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల అమలును సింగరేణి యాజమాన్యం అంగీకరించి ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. పెరిగిన వేతనాలు జనవరి 19 నుంచి అమలు కానున్నట్లు తెలిపారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.359, సెమి స్కిల్డ్ కార్మికులకు రూ.420, స్కిల్డ్ కార్మికులకు రూ.506, హై స్కిల్డ్ కార్మికులకు రూ.593 వేతనం పెంచినట్లు తెలిపారు. అదే విధంగా బోనస్‌ల బకాయిలు, కోల్ ఇండియా వేతనాలు, కార్మిక చట్టాలు అమలుపై సానుకూలంగా స్పందించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

గృహిణులు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు ఆస్మా సుభాని

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: గృహిణులు ఎల్లప్పుడూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు ఆస్మా సుభాని పేర్కొన్నారు. శనివారం నస్పూర్ కాలనీ సేవా భవన్ ప్రాంగణంలో పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు ఆస్మా సుభాని, ఇతర కార్యకర్తలు సేవా భవన్, మనోరంజన్ సముదాయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను, చెత్తాను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. పరిశుభ్రత పక్షోత్సవాల్లో భాగంగా స్వచ్ఛ సింగరేణిగా మార్చేందుకు మహిళలు సహకరించాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఇల్లాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యకర్తలు కొట్టె జ్యోతి, మంజుల, రమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో విద్యార్థులతో ర్యాలీ

పరిశుభ్రత పక్షోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం శ్రీరాంపూర్ ఏరియా సీసీసీ, షిర్కే కాలనీ, నస్పూర్ కాలనీల్లో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన జీఎం సుభాని మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు తమ పుట్టిన రోజుల సందర్భంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెబోగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, ఎస్‌ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, డీజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్, డీవైపీఎం తుకారాం, నాయకులు గోపాల్, అశోక్, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నస్పూర్ కాలనీలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న సేవా అధ్యక్షురాలు ఆస్మా సుభాని

ఎస్టీపీపీలో .....

జైపూర్: పెగడపల్లి విద్యుత్తు కేంద్రంలో శనివారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన అతిథి గృహం సమీపంలో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డు ఇరువైపుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్, ఓఅండ్ఎమ్ జీఎన్ సింగిలు మాట్లాడుతూ... స్వచ్ఛత అనేది ఒకటి రెండు రోజుల కార్యక్రమం కాకుండా నిరంతరం పాటించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు, సిబ్బంది, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎస్టీపీపీ అధికారులు

'స్వచ్ఛ పక్వాడ'లో కార్మికులు భాగస్వాములు కావాలి

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో పరిసరాల ప్రాంతాల పరిశుభ్రం కోసం చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు భాగస్వాములు కావాలని బెల్లంపల్లి ఏరియా స్టోర్ డీవైజీఎం గౌరిశంకర్ అన్నారు. శనివారం స్టోర్‌లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్టోర్ పరిసర ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో స్టోర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.గోపాల్ లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్లు రఘోత్తమరెడ్డి, భాస్కర్, వెంకటేష్, సిబ్బంది వెంకటి, బుచ్చిబాబు, లక్ష్మణ్, కాంతమ్మ, సారయ్య పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న బెల్లంపల్లి ఏరియా స్టోర్ డీవైజీఎం గౌరిశంకర్



మాట్లాడుతున్న ఏఐటీయూసీ ఒప్పంద కార్మిక సంఘం అధ్యక్షుడు ఉపేందర్

ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే కార్మిక వేతనాలు పెంపు

రెబ్బెన, న్యూస్‌టుడే : సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు సింగరేణి యాజమాన్యం వేతనాలు పెంచిందని, పెరిగిన వేతనాలు 2017, జనవరి 1 నుంచి అమలవుతాయని ఏఐటీయూసీ ఒప్పంద కార్మిక సంఘం అధ్యక్షుడు బోగే ఉపేందర్ తెలిపారు. శనివారం గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాల నుంచి ఒప్పంద కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, సమ్మెలు చేయడం జరిగిందని, ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే యాజమాన్యం స్పందించి కార్మికులకు వేతనాలు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం బోనస్, కోలిండియా వేతనాలు, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఒప్పంద కార్మిక సంఘం గోలేటి బ్రాంచి కార్యదర్శి చల్లూరి అశోక్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాయిల్ల నర్సయ్య, నాయకులు సతీష్, నరేష్ పాల్గొన్నారు.

యాజమాన్యం అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి

★ ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు కార్మిక సంఘాలన్నింటికీ యాజమాన్యం సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ డిమాండు చేశారు. శనివారం ఏరియాలోని ఆర్కే-5 గనిని సందర్శించిన ఆయన కార్మికులతో మాట్లాడారు. కంపెనీలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినందునా కార్మికుల నుంచి సభ్యత్వ రుసుం వసూలుచేయడాన్ని నిలిపివేయాలన్నారు. గుర్తింపు ఎన్నికలు నిర్వహణలో జాప్యం జరుగుతుండటంతో సమావేశాలు జరుగక రోజురోజుకు కార్మికుల సమస్యలు పెరిగుతున్నాయన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే మెడికల్ బోర్డును సమావేశ పరచి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు అన్‌ఫిట్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బియ్యాల శ్రీనివాస్, మల్లేష్, ప్రభాకర్, ఆవుల వీరయ్య, సంపం రాజయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే-5 గని వద్ద మాట్లాడుతున్న ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్

ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచడం హర్షణీయం

● భాజపా జిల్లా అధికార ప్రతినిధి కర్నే శ్రీధర్

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచేందుకు యాజమాన్యం ముందుకు రావడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నే శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్‌లో ఒప్పంద కార్మికులను కలుసుకొన్న భాజపా నాయకులు వారికి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ సింగరేణిలోని ఒప్పంద కార్మికుల వేతనాల పెంపుదలకు కృషి చేసిన కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ ఆవుల గోవర్ధన్‌కు, అందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో రానున్న రోజుల్లో ఒప్పంద కార్మికుల మరిన్ని డిమాండ్లు సాధించేందుకు తమవంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు, నాయకులు రాజు, బుద్దె రాజన్న, కాశెట్టి నాగేశ్వరరావు, పిట్టల రవి, సత్రం రమేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఒప్పంద కార్మికులకు మిఠాయిలు తినిపిస్తున్న భాజపా నాయకులు

నిలవాలి.. జీవితాన్ని గెలవాలి



ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

నేటి యువతలో ఆత్మస్థైర్యం సన్నగిల్లుతోంది. చిన్న సమస్యల్ని ఎదుర్కోలేక, బాధల్ని భరించలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. క్షణికావేశంలో తీసుకొంటున్న నిర్ణయాలు ఆ కుటుంబాలను కుదిపేస్తున్నాయి. యువశక్తి దేశానికి ఉపయోగ పడకుండా చేస్తున్నాయి. కఠిక సవాళ్లను ఎదుర్కొని ప్రపంచానికే ఆదర్శంగా మారిన మహనీయుల జీవిత చరిత్రలు, వైకల్యంతో పుట్టి ప్రపంచానికే దిశానిర్దేశం చేస్తున్న వారి నుంచి స్ఫూర్తిని పొందాల్సిన తరుణమిది. గుండెబలాన్ని పెంచుకొని తమ లక్ష్యాలవైపు దూసుకెళ్లేందుకు, దృఢ సంకల్పంతో ముందుకు సాగేందుకు యువత సిద్ధం కావాల్సిన అంశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...


- ఆత్మబలమే ఆలంబన కావాలి
- ప్రతికూలత నుంచే విజయాలు వస్తాయి
- ఆత్మహత్యలు కుటుంబాలకే కాదు దేశానికీ నష్టమే
- నేటి యువత మహనీయుల విజయగాథలు చూడాలి

'బలమే జీవనం.. బలహీనతే మరణం' స్వామి వివేకానందుడు చెప్పిన ఈ మాటలు అనుభవ సత్యాలు. 'చావు బతుకులు ఎక్కడో లేవు. ధైర్యంలోనే బతుకు ఉంది. భయంలోనే చావు ఉంది' అని కూడా వివేకానందుడు ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ మాటలను గ్రహించిన వారెవరూ చావడానికి సిద్ధపడరు. లక్ష్యం కోసం ఎంత కష్టాన్నైనా ఓర్చుకుంటారు. ఎన్ని అవమానాలనైనా భరిస్తారు. మరెన్ని అపజయాలనైనా స్వీకరిస్తారు. వీటిని ఆచరించి విజయాల స్ఫూర్తిని ఇతరులకు పంచుతున్న మహానుభావులు మన సమకాలికులు ఎంతోమంది ఉన్నారు. వారి జీవనశైలిని, ప్రతికూలతను అధిగమించి ఉన్నత శిఖరాలను అందుకున్న తీరును తప్పకుండా తెలుసుకోవాలి.

ప్రేమ విఫలమైందని, ఉపాధ్యాయులు మందలించారని, డబ్బులు ఇవ్వలేదని, చదువులో ర్యాంకు సాధించలేక పోయానని, ఉద్యోగంలో బాసు మందలించాడని ఇలా నిత్య జీవితంలో ఎదుర్కొనే సాధారణ సమస్యల్ని సైతం ఓర్చుకోలేక పోతున్న వారి చూస్తున్నాం. దీంతో సవాళ్లను అధిగమించి అనుకున్నది సాధించగలన్న ఆత్మవిశ్వాసం కొరవడుతోంది. ఆత్మహత్యలే పరిష్కార మార్గమన్నట్లు యువతీయువకులు అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న సంఘటనలు నిత్యం పత్రికలు, టీవీల్లో చూస్తున్నాం. కుమురం భీం జిల్లాలో నవంబర్ మాసం నుంచి ఇప్పటి వరకు పలు కారణాలతో 84 మంది బలవన్మరణానికి పాల్పడ్డట్లు పోలీసు రికార్డులు వివరిస్తున్నాయి. ఇలాంటి వారిలో మానసిక స్థైర్యం పెరగాలి.

పాఠశాల దశ నుంచే మనోబలం పెరగాలని..

చిన్నతన నుంచే పిల్లల్లో సవాళ్లను అధిగమించే తత్వాన్ని అలవరిచే ప్రయత్నం జరగాలి. ఆత్మనూన్యతను పోగొట్టి విజయతీరాలవైపు నడిపించేందుకు వారికి పాఠ్యాంశాల్లో విజయగాథలను అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి ఆంగ్ల పుస్తకంలో 'పర్సనాలిటీ డెవలప్‌మెంట్' అనే పాఠ్యాంశాన్ని పొందుపరిచింది. ఓ కాలు లేకున్నా ప్రపంచ విఖ్యాత భరత నాట్యకారిణిగా ఎదిగిన సుధాచంద్రన్, నరాల వ్యాధితో బలహీన పడిన శరీరంతోనూ గొప్ప రచయిత, స్ఫూర్తి దాతగా ఎదిగిన స్టీఫెన్‌హాకింగ్, కాళ్లూ చేతులు లేకుండా జన్మించి సర్ఫింగ్, గోల్ఫ్, డైవింగ్ క్రీడల్లో ఖ్యాతిగడించడమే కాకుండా ఇతరుల్లో స్ఫూర్తి నింపడానికి ప్రపంచవ్యాప్తంగా తిరుగుతూ ప్రసంగాలు చేస్తున్న ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌కు చెందిన నిక్ విజిసిక్ నేటి తరానికి ఆత్మవిశ్వాసం నింపే స్ఫూర్తిదాతలు. ఇలాంటి వారి విజయగాథలను పాఠ్యాంశంలో చేర్చి విద్యార్థుల్లో ధైర్యాన్ని రంగరించి పోస్తున్నారు.



భవిష్యత్తును చీకటి చేసుకోవద్దు..



యువత పెడదారులు పట్టకుండా, ఆత్మవిశ్వాసం చెడిపోకుండా కౌన్సెలింగ్ చేయాల్సిన యువ ఎస్ఐలు ఇద్దరు సవాళ్లకు భయపడి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కుమురం భీం జిల్లాలో ఈ ఏడాది సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కెరమెరి ఎస్ఐ శ్రీధర్ విధుల్లో ఒత్తిళ్లను తట్టుకోలేక తన క్వార్టర్లోనే సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడగా, రవీంద్రనగర్ ఎస్ఐ శ్రీధర్ హైదరాబాద్‌లో ప్రధాన మంత్రి పర్యటన విధులకు వెళ్లి అక్కడే తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కారణమేదైనా ప్రాణాలు వదిలారు. ఇలా సుశిక్షితులై బాధ్యతాయుతమైన రక్షణ పదవిలోకి వచ్చిన కొత్తలోనే ఇలాంటి సంఘటనలకు పాల్పడం విచారించదగ్గ అంశం. నేటి యువకులు ఇలాంటి చిన్నపాటి సవాళ్లకు భయపడకుండా జీవితంలో విజయం సాధించిన వారి అడుగుజాడల్లో పయనించాలి.

క్యాన్సర్‌ను జయించాడు.. క్రికెట్‌లో వెలిగాడు



భారత క్రికెట్ జట్టులోని ప్రముఖ ఆటగాడు యువరాజ్‌సింగ్ 2011లో ఊపిరితిత్తి క్యాన్సర్ బారినపడ్డాడు. అమెరికాలో దీనికి కీమోథెరపి చికిత్స చేసుకున్నాడు. ప్రాణాంతక వ్యాధిగ్రస్థుడైన ఆయన మనోధైర్యం సడలకుండా క్రికెట్‌లో వన్నె తరగని క్రీడాకారుడిగా తిరిగి జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఆయన విజయం వెనుక ఆత్మబలం, కష్టాలకు వెరవని లక్షణం, లక్ష్యం కోసం తపించే తత్వం, కఠోర సాధలనే కారణం. యువజరాజ్‌సింగ్ తప్పకుండా నేటి యువతకు స్ఫూర్తి.

మన మల్లేశ్‌నే చూడండి..



ఈ నెల 14న కిలిమంజారో పర్వతారోహణ చేసి అక్కడ జాతీయ పతాకాన్ని ఎగురవేసి చరిత్ర సృష్టించిన మన కుమురం భీం జిల్లాకు చెందిన నాయిని మల్లేశ్ ఘనత వెనక ఎన్ని సవాళ్లు ఉన్నాయో పరిశీలించాలి. బెజ్జూరు మండల రెబ్బెన కుగ్రామానికి చెందిన ఆదిమ గిరిజనుడు ఈ విద్యార్థి. తండ్రి మేకల కాపరి, తల్లి వ్యవసాయ కూలి. ఉండేది పూరిగుడిసె. ఈ కష్టాలను లెక్క చేయకుండా గురుకుల విద్యాలయ గురువుల ప్రోత్సాహంతో తాను కలలు కన్న లక్ష్యాన్ని చేరుకున్నాడు. జీవితంలోని సవాళ్లను లెక్క చేయకుండా పట్టుదలతో కఠోర సాధన చేసి కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచాడు.

కాలేజీ ప్రవేశానికి నాలుగేళ్లు పరీక్ష రాశాడు..



ప్రపంచంలోని సంపన్న వ్యాపార సంస్థల్లో ఒకటైన చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ కంపెనీ వ్యవస్థాపకుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు జాక్‌మా పాఠశాల విద్య అనంతరం కాలేజీలో చేరడానికి ప్రవేశ పరీక్షలో నాలుగేళ్ల పాటు ఉత్తీర్ణుడు కాలేదు. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నంలో పలుమార్లు విఫలమయ్యాడు. ఈ పరిస్థితుల్లోనూ ఆయన ఏ సందర్భంలోనూ నిరాశ చెందలేదు. చివరకు ఆంగ్ల ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరి అమెరికన్ల పరిచయంతో వ్యాపార రంగంలో దిగారు. అలీబాబా గ్రూప్ సంస్థను ఏర్పాటు చేశారు. 35.4 బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచంలో సంపన్న సంస్థకు అధిపతిగా ఉన్నారు.

ప్రాణాల్ని తీసుకోవడమే సమస్యకు పరిష్కారం కాదు

- డి.మురళీధర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, వరంగల్



ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది. దాన్ని చూసే విధానాన్ని అలవర్చుకోవాలి. వెతికిపట్టుకోవాలి. ఆత్మహత్యే సమస్యకు పరిష్కారం కాదు. ప్రతి వ్యక్తికీ సమస్య ఉంటుంది. సమస్య, సవాళ్లు లేకుండా ఎదుగుదల ఉండదు. వాటిని ఎదుర్కొంటేనే మనిషిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఎవరికీ పుట్టుకతో అలవాట్లు రావు. వాటిని నేర్చుకోవాలి. గట్టి సంకల్పంతో ముందుకు సాగాలి. నేటి యువతకు పెద్దల నుంచి మంచి ప్రేరణ అవసరం.

ఇన్ఫోసిస్ నారాయణమూర్తి విజయగాథ చదవండి



ప్రపంచ ఐటీరంగ దిగ్గజాల్లో ఒకరైన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి చదువులో చురుకైన విద్యార్థి. ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించారు. మద్రాసు ఐఐటీలో సీటు లభించింది. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా ఐఐటీ ఫీజులు చెల్లించలేనని సొంతూరు మైసూరులో ఉన్న చదువును చదువుకోవాలని ఆయన తండ్రి సూచించారు. దీంతో తన ఐఐటీ కలలు కరిగిపోతున్నందుకు ఒకింత బాధపడ్డ నారాయణమూర్తి తండ్రి మాట జవదాటక సొంతూరులోనే చదువుకొని ఆ తర్వాత ఎంటెక్ చేసి లక్ష్య సాధనలో కృతకృత్యులయ్యారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశించి ఈ రోజు ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా ఇన్ఫోసిస్‌ను నిలబెట్టిన నారాయణమూర్తి తండ్రి మాటకు బాధపడి ఆనాడే ఆత్మహత్య చేసుకొని ఉంటే ఇంతటి వాడయ్యేవాడా?



ఎంఆర్ టీకాలు తీసుకొని ధ్రువపత్రాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులతో వైద్యారోగ్య సిబ్బంది

ఒప్పించి.. మెప్పించారు

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రముఖ ప్రైవేటు పాఠశాల వారు ఎంఆర్ టీకాలు వారి పాఠశాలలోని విద్యార్థులకు ఇప్పించటానికి నిరాకరించారు. ఈ టీకా వల్ల దుష్పరిణామాలు ఏర్పడితే తమ పాఠశాలకు మచ్చ వస్తుందని అంగీకరించలేదు. దీంతో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారులు పలు మార్లు ఆపాఠశాల యాజమాన్యం వద్దకు వెళ్లి టీకా ప్రయోజనాలను వివరించారు. ఎట్టకేలకు వారిని అంగీకరింపచేసి, పోషకుల అనుమతిని తీసుకొని శనివారం ఆ పాఠశాలలోని సుమారు 2,500 మంది విద్యార్థులకు ఒకే రోజులో టీకాలు వేశారు. టీకాలు వేసిన అనంతరం విద్యార్థులను కొంత సేపు పరిశీలన కోసం ఉంచారు. విద్యార్థులకు టీకా తీసుకున్నట్లు ధ్రువపత్రాలను సైతం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ పి.సాధన, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి చంద్రశేఖర్, యునిసెఫ్ ప్రతినిధి విక్రమ్‌రెడ్డి, పరిశీలకునిగా వచ్చిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి చేతన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.



Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he <u>can help</u> her'. **Indirect speech:** He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట


బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- **వాడపర్తి, నవచరణ్ రాయుడు,** గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లావేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెస' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీఏ పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్య 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

కేసుల పురోగతికి నూతన పద్ధతులు అవలంబించాలి



మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : కేసుల పురోగతికి ఆధునిక విచారణ పద్ధతులు అవలంబించాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లోని పోలీస్ సమావేశం మందిర్‌లో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట జిల్లా ఎస్పీ హరితహారంలో పోలీసులు నాటిన మొక్కల వివరాలు పోలీస్‌స్టేషన్‌ల వారీగా అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గణేష్, బక్రీద్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేలా నాలుగు అంచెల భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్టాటిక్ బందోబస్తు, సున్నిత ప్రాంతాలలో పికెట్, మొబైల్ పార్టీలను, స్ట్రైకింగ్ ఫోర్స్ వంటివి వినియోగించాలన్నారు. అక్రమ పశువుల సంతలు ఏర్పాటు చేసిన, అక్రమ రవాణా చేసిన వారిని నిఘాతో అరికట్టాలన్నారు. రానున్న పండుగలకు జిల్లా మొత్తం ప్రణాళిక బద్ధమైన పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు కింది సూచనలు పాటించాలన్నారు.

☛ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, రోడ్డుపైన, ఇరుకుగా ఉండే వివాదాస్పద ప్రాంతాలలో మండపాలను ఏర్పాటు చేయవద్దు.

☛ మండపాన్ని సురక్షితమైన వస్తువులతో నిర్మించుకోవాలి. జంతువులు వంటివి రాకుండా జాగ్రత్తలు పాటించాలి.

☛ మండప నిర్వాహకులు లేదా వలంటీర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి చరవాణి నంబర్‌లను రాతపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లలో అందించాలి.

☛బలవంతంగా ఎవరి వద్ద చందాలు వసూలు చేయరాదు, పెద్ద గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసే వారు భద్రత కారణాల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవచ్చు.

☛ విద్యుత్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలి. విద్యుత్తు ప్రమాదం జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి.

☛ప్రతి మండపం వద్ద పోలీసుల పాయింట్ బుక్ ఉంచుకోవాలి. జిల్లాలో చేసే ర్యాలీలకు, ఊరేగింపులకు ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

☛ భారత అత్యున్నత న్యాయస్థానం డీజేపై పూర్తిగా నిషేధం విధించినందున్న వాటిని వినియోగించరాదు. సాధారణ బాక్స్ లాంటి స్పీకర్‌లను వినియోగించాలి. శబ్ద కాలుష్యం చేయరాదు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, **ఉ.8.00 : వంటచేయతరమా** – బ్రెడ్ కబాబ్స్, **ఉ.9.30: గోరుముద్దలు** – మంగుళూర్ బన్స్, **ఉ.11.00 : బాబాయ్ హోటల్** – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, **ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00:** ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ **అతిథి, మ.1.30, రా.08.30:** ప్రముఖ రెస్టారెంట్‌లో **ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్** - ఎగ్ పకోడి, **మ.2.15: పిండివంటలు,** ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్** – తెరియాకు చికెన్, **సా.5.00: స్నాక్స్** – టొమాటో పాస్తా, **రా.7.00: మమ్మీస్ కిచెన్** – మ్యాకోరోని చీజ్ బాల్స్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, **రా.10.15: చోటా చెఫ్** – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **హరీష్ హండే,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **హరీష్ హండే,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: **ఉదయం:** 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, **మధ్యాహ్నం:** 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES: **ఉదయం:** 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: **ఉదయం:** 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: **ఉదయం:** 06-45 జిద్దీ, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.

1. మిరపనాట్ల సమయంలో మెలకువలు
2. జీవాల్లో మెరుగైన పునరుత్పత్తికి యాజమాన్యం
3. ఆయిల్ పామ్‌లో గెలకుళ్ళు నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు



పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.

రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను ఆఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు



వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

పట్టుదలతో సాగితేనే లక్ష్య సాధన సులువు

కుమురం భీం పాలనాధికారి చంపాలాల్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : పట్టుదలతో సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థి మల్లేష్ నిరూపించారని పాలనాధికారి చంపాలాల్ పేర్కొన్నారు. స్థానిక పీటీజీ గురుకులంలో 10వ తరగతి చదువుతున్న మల్లేష్ దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన 5835 మీ.కిలిమంజారో పర్వతారోహణం చేసి శనివారం ఆసిఫాబాద్‌కు చేరుకోవడంతో టీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల గురుకులంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న పాలనాధికారి మాట్లాడుతూ అసాధ్యాన్ని సాధ్యం చేస్తూ పర్వాతారోహణం చేసి జిల్లా, రాష్ట్రానికే గొప్ప పేరు తెచ్చారన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలి రావడం హర్షనీయమన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మల్లేష్ ఆదివాసుల్లో చరిత్ర సృష్టించారన్నారు. పేదరికాన్ని లెక్కచేయకుండా లక్ష్యం సాధించి అందరికి ఆదర్శంగా మారాడన్నారు. త్వరలో ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి సన్మానించేలా చూస్తామన్నారు. పర్వతారోహణం చేసి జాతీయ జెండా ఎగురవేసి ఆదివాసుల ఆరాధ్య దైవం కుమురం భీం, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి ఆదివాసులకు ఎనలేని గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం పాలనాధికారి, ఎమ్మెల్యే, పాఠశాల ఉపాధ్యాయులు, జాగృతి విద్యార్థి సంఘం, వివిధ సంఘాలు విద్యార్థి మల్లేష్‌ను, కుటుంబ సభ్యులను, గతేడాది రెనాక్ పర్వతారోహణ చేసిన విద్యార్థిని అంజలిని ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించారు. అక్కడి నుంచి ఏఆర్ హెడ్‌క్వార్టర్ వద్ద ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ విద్యార్థి మల్లేష్‌ను సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలనాధికారి చంపాలాల్



పట్టణంలో మల్లేష్ ఊరేగింపు

భారీ ప్రదర్శన

మల్లేష్ శనివారం ఆసిఫాబాద్‌కు చేరుకున్నారు. మొదట మంచిర్యాలలో ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో కర్ణన్‌ను కలిశారు. అక్కడి నుంచి ఆసిఫాబాద్‌కు చేరుకోగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మల్లేష్‌కు ఘనస్వాగతం పలికారు. స్థానిక కుమురంభీం, అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓపెన్ జీపుపై మల్లేష్, అమ్మానాన్నలు అర్జయ్య, పున్నక్క ఉపాధ్యాయులు ఎక్కి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక టీటీడబ్ల్యూఆర్‌జేసీలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ డా.ఈ.శంకర్, గిరిజన సంక్షేమ శాఖ ఆర్‌సీఓ రమేశ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కనక యాదవరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, కుమురంభీం, ఆదిలాబాద్ జిల్లాల డీసీఓలు సత్యనారాయణ, గంగాధర్, కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాళ్లు రాజారాం, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్, వైస్ ప్రిన్సిపల్ ఉప్పలయ్య, పీడీ శ్రీనివాస్, పీఈటీ సారంగపాణి, స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊశన్న, జిల్లా అధ్యక్షుడు హేమంత్ షిండే, చైతన్య, గిరిజన నాయకులు పోచ్చయ్య, సిడాం శంకర్, జాగృతి విద్యార్థి సంఘ నాయకులు సాయి శ్రావణ్, నవీన్, మనీష్, కార్తీక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ స్టడీసర్కిల్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శాంతినగర్, నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అటవీశాఖలో భర్తీ చేసే ఉద్యోగాల రాత పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర సంచాలకుడు జి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా అటవీశాఖలో భర్తీ చేసే బీట్, సెక్షన్, రేంజి అధికారుల ఉద్యోగాల కోసం నిర్వహించే రాత పరీక్షలకు ఉచితశిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 21 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌బీసీస్టడీసర్కిల్స్.సీజీజీ.ఇన్' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం నాలుగు జిల్లాలకు కలిపి 150 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలకు మించకుండా కుటుంబ వార్షికాదాయం ఉండాలని సూచించారు. శిక్షణ సమయంలో ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం టీ, స్నాక్స్ అందిస్తామన్నారు. సెప్టెంబర్ 4వతేదీ నుంచి 45రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పూర్తి వివరాలకు 08732-221280, 99496 84959ను సంప్రదించాలని సూచించారు.

రేపటి నుంచి బీఎస్‌ఎన్‌ఎల్ మహామేళాలు

డీజీఎం ఎస్.నాగిరెడ్డి

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈ నెల 21 నుంచి 24 వరకు ఉమ్మడి జిల్లాలో బీఎస్‌ఎన్‌ఎల్ మహామేళాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డీజీఎం ఎస్.నాగిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీఎంటీడీ బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం జిల్లాల పరిధిలోని 21 ప్రాంతాల్లో మేళాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎక్కువగా అంతర్జాలం వాడే వినియోగదారుల కోసం ఓచర్ రూ.444 ఉపయుక్తంగా ఉంటుందని, ప్రతి రోజు 4 జీబీ డాటాను వాడుకోవచ్చని, కాలపరిమితి 90 రోజులని పేర్కొన్నారు. ఈ నెలలో రూ.188, రూ.289, రూ.389 మూడు కొత్త ఓచర్లు ప్రారంభమయ్యాయని, దీని గురించి మేళాలో తమ సిబ్బంది వివరిస్తారన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూ.49 పథకం ఉందని, ఎంసెట్, నీట్, జేఈఈ తదితర పోటీపరీక్షల్లో ర్యాంకు సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కొత్త పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో ఎస్‌డీఈ కె.సముద్రం, జేటీఓ ఎం.భాస్కర్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీజీఎం ఎస్.నాగిరెడ్డి, అధికారులు

రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.. సమస్యలు పరిష్కరించండి

ఎన్‌ఎఫ్‌టీఈ సర్కిల్ కార్యదర్శి రాజమౌళి

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు, కార్మికులు బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నామని, రాత్రింబవళ్లు పని చేస్తున్నామని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని జాతీయ టెలికాం ఉద్యోగుల సమాఖ్య(ఎన్‌ఎఫ్‌టీఈ) సర్కిల్ కార్యదర్శి ఎ.రాజమౌళి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో జరుగుతున్న సమాఖ్య 2వ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రెండోరోజైన శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేతన సవరణ బిల్లు ఇంకా పెండింగులోనే ఉందని, ఉద్యోగ విరమణ పొందిన రోజే ఉద్యోగికి లబ్ధి చేకూర్చడంతో పాటు నెలనెలా పింఛను చెల్లించాలన్నారు. ఈ విషయంపై గతంలో జాతీయస్థాయిలోనూ దిల్లీలో సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, కాని కేంద్రం నుంచి స్పందన కరవైందన్నారు. దేశవ్యాప్తంగా తమ సేవలు ఉన్నాయని, ఇటీవల అమర్‌నాథ్ యాత్ర సందర్భంగా లోయలో బస్సు గల్లంతు అయినప్పుడు వెంటనే స్పందించి బీఎస్‌ఎన్‌ఎల్ ప్రత్యేక టవరు ఏర్పాటు చేశామన్నారు. దేశంలో 65వేలకు పైగా సెల్‌టవర్లు ఉన్నాయని, మారుమూల ప్రాంతాల్లోని ఇంటింటా తమ సేవలు ఉండేలా కార్మికులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల మరణించిన సమాఖ్య సభ్యుల ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఎన్‌ఎఫ్‌టీఈ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాక్షరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విలాస్, ఎం.సుభాష్, సేవా జిల్లా కార్యదర్శి ఈ.నర్సిములు, తెలంగాణ పాత పది జిల్లాల సమాఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌ఎఫ్‌టీఈ సర్కిల్ కార్యదర్శి ఎ.రాజమౌళి



ఇటీవల మరణించిన సమాఖ్య సభ్యుల ఆత్మశాంతి కోసం మౌనం పాటిస్తున్న పలు జిల్లాల కార్యదర్శులు

22న ఉమ్మడి జిల్లా అండర్-17, 19 కార్ఫ్‌బాల్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం: ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నెం.1లో ఉమ్మడి జిల్లా అండర్-17, 19 బాలబాలికల కార్ఫ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పాఠశాల, కళాశాల క్రీడాసమాఖ్య కార్యదర్శులు జక్కుల శ్రీనివాస్, బాబురావు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసక్తి గల విద్యార్థులు పోటీల కన్వీనర్ ఎన్.హరిచరణ్‌కు ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలని, వివరాలకు 98660 81088ను సంప్రదించాలని సూచించారు.

ఏఐకేఎంఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23న భైంసాలో నిర్వహించ తలపెట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు దొండ ప్రభాకర్ కోరారు. శనివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిష్టయ్య, శంకరన్న, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ఎన్ఐఓఎస్ పరీక్ష

వయోజన విద్య ఉపసంచాలకురాలు దుర్గాభవాని

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆదివారం జాతీయ సార్వత్రిక విద్య పరీక్షను నిర్వహిస్తున్నట్లు వయోవిద్య ఉప సంచాలకురాలు దుర్గాభవాని పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఆ శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ పరీక్షను ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1,076 కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. మంచిర్యాల జిల్లాలో 50 వేలు, ఆదిలాబాద్ జిల్లాలో 4వేలు, నిర్మల్‌లో 3వేలు, కుమురుం భీం జిల్లాలో 3 వేల మంది రాస్తారని వివరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ పరీక్షను రాసేందుకు అవకాశం ఉందని తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: మహిళల సంరక్షణ కోసం నిర్దేశించిన చట్టాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని ప్రముఖ కంటివైద్యుడు యు.కృష్ణంరాజు అన్నారు. నవతెలంగాణ విద్యార్థి సమాఖ్య (ఎన్‌టీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎన్.బి.ఆర్.డిగ్రీ కళాశాలలో మత్తుపదార్థాలు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులంతా కలిసిమెలిసి ఉండాలని, ఈవ్‌టీజింగ్ పేరిట వేధింపులకు పాల్పడొద్దన్నారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, లేకపోతే చేజేతులా జీవితాలను దెబ్బతీసుకున్నవారమవుతామని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను మంచిమార్గంలో ప్రోత్సహించాలన్నారు. అనంతరం షీ బృంద ఎస్సై అంజమ్మ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసమే షీ బృందం పనిచేస్తుందన్నారు. ఎక్కడైనా వేధింపులకు పాల్పడుతున్నా, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తున్నా తమకు సమాచారం అందించాలని సూచించారు. చెడుఅలవాట్లకు దూరంగా ఉంటూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రాజులదేవి శ్రీనివాస్, నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి, వెంకటేశ్, కళాశాల ప్రధానాధ్యాపకుడు గంగాధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణంరాజు



దృశ్యశ్రవణ సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారులు

ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి

విద్యాశాఖ సంచాలకుడు కిషన్

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు కిషన్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ నమోదు ప్రక్రియ మందకొడిగా సాగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 94శాతం నమోదును పూర్తి చేశామని ఈ నెల 25 తేదీ వరకు లక్ష్యం పూర్తిచేస్తామని జిల్లా సెక్టోరియల్ అధికారులు లస్మన్న, గజేందర్ ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ శ్రీహరిబాబు, పలు మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు.